చీనీ అంట్లు

కోరుకొండ చీనీ ఆరంజ్ (బత్తాయి పాస్తు కుకి) బద్దెరు లేక నెల్లిపేన అంట్లు 1-కి గు 1/8/-, విత్తనములపేన చీనీ, కమా, నుంచినిమ్మ, కచ్చిలీ, నారదబ్బ 1-కి గు 1/- అమ్మకమునకు రడమూరుగా నున్నవి.

సి. వి. సుబ్బరాజు, రాచపల్లె, కోడూరుపోస్టు (కడప జిల్లా.)

ఆంధ్రపత్రిక.

31662)

షైనింగ్ స్టార్ డైమెండ్సు
(రిజిష్టర్డు)
రేటు:

పెద్దసైజు	100 కోమలు	రు. 23
2½. 3. 4	.. ..	.. 18
5. 6. 7	.. ..	.. 16
8. 9. 10	.. ..	.. 13
11. 50	.. ..	.. 11

ప్యాన్సీ నగలకు ప్రత్యేకముగా చేయబడినవి.
కె. అశ్వినీ మనవా కోట్టి అండ్ కో, షరాపు వ్యాపారం. తిరుచినాపల్లి.

The Andhra Patrika, Madras. Regd. No. 1118. Vol 32. WEDNESDAY. 12th December, 1945. No. 211. వెల ఒకఅణా Founder : K. Nageswara Rao

కలకత్తాలో గాంధీ-వేవెల్ సమావేశం

సంభాషణలు గంటలోపునే ముగిసినవి

ప్రాచ్యరంగ సైనికోద్యోగితో మహాత్ముని చర్చ

'ప్రజలను, దేశమును సేవించుటకే నేను ఇక్కడకు వచ్చినాను'



కలకత్తా, డిసెంబరు 10 : నేటి సాయంత్రం సుమారు ఆరున్నర గంటలకు గాంధీ-వైస్రాయి సమావేశం జరిగింది. గాంధీజీ వేవెల్‌ను ప్రభుత్వభవనములో కలుసుకొన్నారు. అక్కడ దాదాపు రెండు గంటలున్నా రాజప్రతినిధితోటి సంప్రతింపులు 50 నిమిషాల్లోనే ముగిసినవి.

అక్కడ ప్రాచ్యరంగం సేనాని లెఫ్టినెంట్ జనరల్ సర్ ఆర్థర్ స్మిత్‌ను కూడా గాంధిజీ కలుసుకున్నారు.

ఈ సంప్రతింపు లప్పుడు బెంగాల్ గవర్నర్ కేసీ లేడు.

తిరిగి గాంధిజీ వేవెల్‌ను కలుసుకుంటారో లేదో తెలియదు.

గాంధిజీ కారు ప్రభుత్వభవనంకు రాక పూర్వమే భవనం ఉత్తరప్రక్క గేటువద్ద ప్రజలుచేరారు. గాంధిజీ ఈ సమూహాన్ని చూచి మరొకదారిని భవనం ఆవరణను ప్రవేశించారు.

తిరిగి వచ్చేప్పుడు, ప్రజలు ఇంకా అలాగే ఉండడంచూచి కారుదిగి నడిచి వచ్చి రెండు నిమిషాలు ఉపన్యాసం చేసారు: "నేను ప్రభుత్వభవనంలోకి పోతూ ఉన్నప్పుడు ఈ సమూహాన్ని చూచాను. అంచేతనే ఇప్పుడు నడిచివస్తున్నాను. మీరు నిశ్శబ్దంగా, శాంతంగా ఉండాలి. నేను ముసిలివాణ్ణయినాను. తట్టుకోలేను. మీరు నన్ను కారులో పోనివ్వకపోతే సోదేపూర్ ఆశ్రమంవరకూ నడిచేవెళ్లవలసి వస్తుంది.

"మిమ్మలను, దేశమునూ సేవించుటకే నేను ఇక్కడకువచ్చాను. క్రమశిక్షణ, కట్టుబాటు చాలా అవసరం అని మీకు సలహాఇస్తున్నాను. భారతదేశం, పూర్వం తన శాంతి సందేశంద్వారా మహోన్నత స్థితినిపొందింది. శాంతిక్రమశిక్షణద్వారానే మనం స్వాతంత్ర్యాన్ని పొందగలం.

"సోదేపూర్ ఆశ్రమముకు ప్రార్థనల్లో పాల్గొనుటకు వేలకువేలు వస్తున్నారు' అందరు నిశ్శబ్దంగా ఉంటారా.

"అయితే మీరు నన్ను కారులో వెళ్లనిస్తారా?"

'పోనిస్తాం' అని ప్రజలు ప్రత్యుత్తరం ఇచ్చి దారిచేసారు.

గాంధీజీ కారులో యెక్కి నమస్కారములు చకంగా చేతులు కలిపి కూర్చున్నారు.

8-30 గం కారు రాజప్రతినిధి భవనం డివెళ్లిపోయింది.

గాంధి-జిన్నా సమావేశం?

పాట్నా, డిసెంబరు 10 :— గాంధి - జిన్నా సమావేశం త్వరలోనే జరుగవచ్చు ననియు, అట్టిది అసంభవముకాదనియు ఒక కాంగ్రెసు ప్రముఖుడు నేడు ఓరియంటల్ ప్రెస్ ప్రతినిధితో అన్నాడు:

పండిత నెహ్రూగారున్నూ, సర్దార్ పటేలుగారున్నూ ఏ నోరణిలో ఉపన్యసించినప్పటికి, ముస్లింలీగుతో 'సమాధానపడవలెననే ఆసక్తి ఎక్కువగా గాంధి మహాత్మునకు కలదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ముస్లింలీగు అభ్యర్థులు విజయముపొంది ఎన్నుకోబడిరి. రాష్ట్రీయ అసెంబ్లీ ఎన్నికలు ఇంకా జరుగవలసియున్నప్పటికి ఢిల్లీ అసెంబ్లీలో మాత్రము ముస్లింలీగుకు ప్రధానమయిన పార్టీ ప్రాతినిధ్యం ఏర్పడింది. ఈ విషయమును యిప్పుడే గమనించవలసియున్నది.

విశాఖజిల్లా విభజన

ప్రస్తుతము నిలిపివేయబడినది

మదరాసు, డిశంబరు 11: విశాఖపట్నం జిల్లా విభజనను విషయమున యేర్పాటులు మదరాసు ప్రభుత్వంవారు తాత్కాలికముగ నిలుపుచేసిరి. విశాఖపట్నంలో యుద్ధము ముగిసినా యింకను మామూలు పరిస్థితు లేర్పడలేదు గనుక, ప్రస్తుతం యీ ప్రయత్నం నిలిపివేసినట్లు తెలుస్తున్నది. కనుక ఉత్తర విశాఖ ముఖ్యపట్నం నిర్ణయం యిప్పుడు జరుగదు. ఇతర విధమున విభజన ఏర్పాటులన్ని యిటివరకే జరిగి సిద్ధంగా నున్నవి. రెవెన్యూశాఖ విభజన క్రొత్త కలక్టరు నియామకం మాత్రం మిగిలియున్నవి. అది సత్వరం జరుగునని యిటీవల ఊహించబడెను. కాని యిప్పుడు వాయిదా పడినది.

బందరులో 144-వ సెక్షను

బందరు, డిసెంబరు 11 : ఈ సంవత్సరం ముస్లిముల మొహరం పండుగ దినాలలోనే హిందువుల వైకుంఠ ఏకాదశికూడా వచ్చినందువల్ల, హిందూ ముస్లిము కొట్లాటలు జరుగుతే వేమోననే ఉద్దేశంతో బందరు సబ్ డివిజనల్ మేజిస్ట్రేటుగారు, డిసెంబరు 15 వ తేదీన సాయంకాలము 4 గంటల తర్వాత హిందూ, ముస్లిం ఊరేగింపులు ఏవీ జరగరాదని 144 వ సెక్షను క్రింద ఆజ్ఞలు జారీచేసారు. డిసెంబరు 14 వ తేదీకి కూడా ఈ ఉత్తరువు వర్తిస్తుంది. స్వ. వి.

అహింసా సిద్ధాంతంలో కాంగ్రెసు విశ్వాసము

విస్పష్టం చేయుటకు కార్యవర్గ యత్నం

ఢిల్లీలో కాంగ్రెస్ మహాసభ ఏప్రిల్‌లో జరుగును

కలకత్తా, డిసెంబరు 10: 'రాబోవు కాంగ్రెస్ మహాసభను ఏప్రిల్ మొదటి వారములో ఢిల్లీలో జరుప కాంగ్రెస్ వర్కింగ్ కమిటీవారు నిశ్చయించిరి. కాంగ్రెస్ మహాసభను ఏప్రిల్ మొదటివారం కంటె ఆలస్యంగా జరుప వీలుపడదని వర్కింగ్ కమిటీలో అత్యధిక సంఖ్యాకులు అభిప్రాయ పడుటవల్ల ఈ నిర్ణయము జరిగినది' అని ఆసోసియేటెడ్ ప్రెస్ రాజకీయవిలేఖరి వ్రాయుచున్నాడు.

రాష్ట్రీయ శాసనసభలకు ఎన్నికలు పూర్తియైన తరువాత ఢిల్లీనగరము ముఖ్య రాజకీయ పరివర్తనలకు కేంద్రముగా నుండును గనుకను, గత కాంగ్రెస్ కన్వెన్షను ఢిల్లీలో జరిగియుండుటచేతను రాబోవు కాంగ్రెస్ మహాసభను ప్రభుత్వ కేంద్రస్థానమగు ఢిల్లీలో జరుపుట ఉచితమని భావింపబడుచున్నది.

ఎన్నికల ఫలితము తెలిసినతరువాత భవిష్యత్ భారత రాజ్యాంగ ప్రతిపత్తి విషయమై కాంగ్రెసు అవలంబింపదగిన వైఖరిని ఢిల్లీ కాంగ్రెసు మహాసభ నిర్ణయింపవలసియుండును.

డిసెంబరు 15 తేదీలోపుగా నాల్గణా చందాదార్లను చేర్చుట పూర్తిచేయవలెనని, ఫిబ్రవరి 15 తేదీలోపుగా జిల్లా, రాష్ట్రీయ కాంగ్రెస్‌కమిటీల ఎన్నికలను పూర్తిచేయవలెనని, మార్చి 15 తేదీలోపుగా అధ్యక్ష నామినేషన్లు పూర్తికావలెనని మార్చి మాసవవారం లోపుగా మా

(2 వ పేజి చూడుడు)

అర్. పట్వర్ధన్ అరెస్టు

మదనపల్లి, డిసెంబరు 10: మైసూరు రాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ మహాసభ మైసూరు సమీపంలోని నంజనగూడులో జరుగనున్నది. ఆ మహాసభలో ఆకర్షణకరమైన ఉపన్యాసం ఇచ్చినందుకు ఆర్. పట్వర్ధన్ గారిని దేశరక్షణ చట్టంకింద మైసూరు పోలీసులు ఈ ఉదయం అరెస్టు చేశారు. (స్వ. వి.)

'మా అహంకారఫలితం అనుభవిస్తున్నాము'

మధ్యపరగణాలఉద్యోగిఐ. సి. ఎస్. ప్రసంగం

'క్విట్‌ఇండియా' కోరిక సరియైనదేనని ప్రకటన

బుల్లానా (మధ్యపరగణాలు), డిశంబరు 10: మధ్యపరగణాలలో బుల్దానాకు డిప్యూటీ కమిషనరుగా నున్న లాలీగారు (ఐ. సి. యస్.) నేడు బుల్దానా పౌరుల సమావేశంలో ఉపన్యసిస్తూ యిలా అన్నాడు:-

కాలం పూర్తిగా మారిపోయింది. నేను మీమీద అధికారం చేయుటకు ఇక్కడ లేను. మీకు సేవ చేయుటకే ఉన్నాను.

ఆంగ్లేయాధికారులమైన మేము ఇండియా విడిపోవలెనని భారతీయులు కోరుతున్నారు. అలా కోరడం న్యాయమే. నేను మీకు అక్కరకు వచ్చేటట్లుగా సేవచేయలేని యెడల యీ దేశం వీడి నేను పోతాను.

ఇంతకుపూర్వం నూలో కొందరు చాలా అధికార గర్వంతో అహంకారంతో ప్రవర్తించారు నిజమే. కాని అందుకు మాకు బుద్ధివచ్చేటట్లు చేయబడెను; యిప్పుడు అధికారాహంకారంతో ఎవ్వరూ ప్రవర్తించరు. మీ కోరికలయెడల నాకు సంపూర్ణమైన ఆదరణాభిమానం ఉంది. నేను మీ కందరికీ సులభసాధ్యుడను. మీకు సాయపడుటకు నా శక్తికొలదీ కృషిచేస్తాను. మాకు యీ దేశంలో చూపబడినంత గౌరవాదరణ మర్యాదలు మరెక్కడా లేవు. మేము భారత దేశానికి కృతజ్ఞులమై ఉండాలి.

'నేడో రేపో అధికారం ప్రజలపరంకాగలదు'

ప్రార్థనసభలో గాంధిజీ ప్రబోధం

'నియమబద్ధులై మెలగినగాని స్వరాజ్యం లభించదు'

కలకత్తా, డిసెంబరు 10 :

నేటి ప్రార్థన సభలో గాంధిజీ ఆజాద్ కూడా ఉపన్యసించారు. ముందు గాంధిజీ క్రమశిక్షణావశ్యకతను గురించి చెప్పారు.

"మనము సుశిక్షితులంకాదనీ, అంచేత స్వరాజ్యమునకు అనర్హులమనీ ఇతరులు వేలెత్తిచూపడానికివీలు లేకుండాచేయాలి.

"స్వాతంత్ర్య సంపాదనకు శాయశక్తులా, హృదయపూర్వకంగా పని చేస్తున్నాము. నేడో రేపో మనకు అధికారములభించవచ్చును. అప్పుడు మనం సుశిక్షితులుగా లేకుంటే ఏమీ చేయలేము.

"బ్రిటిష్ పరిపాలన ముగిసింతరువాత, భారతదేశం మీద దండెత్తి వచ్చేవారు ఎవ్వరూ ఉండరని ప్రజలు అనుకోరాదు. నియమబద్ధులై ఉండుట నేర్చుకోకపోతే ఎవరో ఆ అధికారాన్ని తిరిగి లాక్కొనవచ్చును. అలాగాక నియమబద్ధులై ఉండి అధికారాన్ని సరిగ్గా వినియోగించడం తెలుసుకుంటే ఆ అధికారాన్ని లాక్కొనుట ఎవ్వరికీ సాధ్యంకాదు. అప్పుడే సరియైన స్వరాజ్యం లభించుతుంది. నియమబద్ధులనుటకు ప్రార్థన మంచి శిక్షణ ఇస్తుంది.

ప్రసంగంలో ప్రార్థనలకు సోదేపూర్ వచ్చే ప్రజల పద్ధతిని విమర్శిస్తూ ఇలా చెప్పారు. "నిన్న కొందరు రైళ్లు ఇంజన్లమీద పెక్కి మరికొందరు గార్డుపెట్టెలో యెక్కివచ్చినట్లు నేను విన్నాను. ఇది మంచిదికాదు. ఈ ప్రమాదంలో చాలా మంది మరణించవచ్చు."

అజాద్ మాట్లాడుతూ తామందరూ ప్రజాసేవలో నిమగ్నమై ఉన్నారనీ, ప్రజలందరూ, కాంగ్రెస్ సేవకులుగా భావించుకొని రానున్న పోరాటంలో ఎంత త్యాగం అయినా చేయడానికి సిద్ధం కావాలని హెచ్చరించారు.

ఆంధ్రుల రాజధాని బెజవాడ

అరవవారికి తిరుచునాపల్లి

బెజవాడ పురపాలకసంఘంవారి సన్మానసభలో సర్ స్ట్రాతీ ప్రసంగం

పరిపాలనాసౌలభ్యంకోసం రాష్ట్రాన్ని విభజించడంఅవసరం

("ఆంధ్రపత్రిక" విలేఖరి)

బెజవాడ, డిసెంబరు 11: "పరిపాలనా సౌలభ్యంకోసం రాష్ట్రాన్ని విభజించకతప్పదు. నిరంతరాభివృద్ధి పొందుతున్న బెజవాడనగరమే ఆంధ్రదేశానికి తప్పక రాజధాని కాగలదు. ఉదాహరణకు ఒక విషయం చెబుతాను: ఒక ఇరిగేషన్ ఇంజనీరు; ఒక రోడు ఇంజనీరు వున్నంత మాత్రాన పరిపాలన సామర్థ్యంతో సాగజాలదు. నాకు వున్న పరిపాలనా అనుభవముతో నా వ్యక్తిగత భావాన్ని చెప్పగలుగుతున్నాను. మద్రాసు నగరాన్ని ఢిల్లీ మాదిరిగా ప్రత్యేక రాష్ట్రముగా ఎంచవచ్చు. తమిళ జిల్లాలకు తిరుచునాపల్లి రాజధానిగా వుండవచ్చు. అప్పుడు బెజవాడనగరమే తెలుగు జిల్లాలకు రాజధాని కావలసివుంటుంది. ఈ పద్ధతిలో విభజన జరిగినట్లయితే చక్కగా సమర్థతంలో పరిపాలన జరపవచ్చు.

బెజవాడకు కావలసిన పౌర సౌకర్యాలే ప్రభుత్వ జాబితాలో అగ్రస్థానాన్ని ఆక్రమించివున్నవి. పరికరాలు లభ్యంగానే వాటిని పీకా పొందగలరు. మీకు తగినంత నీటి సరఫరాకూడా లభ్యమవుతుంది. మీ అవసరాలన్ని తీరగలవు," అని మద్రాసు ప్రభుత్వ ప్రథమ సలహాదారు సర్ డి. ఎన్. స్ట్రాతీగారు బెజవాడ మున్సిపల్ కౌన్సిలువారు ఏర్పాటుచేసిన సన్మానపత్ర సమర్పణ సందర్భంలో తెలియజేశారు. కృష్ణాజిల్లా జోర్డు, జిల్లా యుద్ధకమిటీ, బెజవాడ పురపాలక సంఘాలవారు కలసి స్ట్రాతీగారికి సన్మానం జరిపారు.

కాంగ్రెసుకు మరిరెండువిజయాలు

న్యాయపతి నారాయణ మూర్తి ఘానిఖాన్ గెలిచారు

విశాఖపట్నం, డిశంబరు 10 :గంజాము విశాఖపట్నం నియోజకవర్గంలో కేంద్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికలందు, కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ న్యాయపతి నారాయణమూర్తిగారు అత్యధికమైన ఓట్లసంఖ్యతో అఖండవిజయము పొందినారు. శ్రీ నారాయణమూర్తిగారికి 26740 ఓట్లు ఆయన ప్రత్యర్థులు శ్రీ హరికిషన్ సాహు (హిందూమహాసభ)కు 232 ఓట్లు శ్రీ పట్టాభిరామిరెడ్డి (స్వతంత్ర) 323 ఓట్లు లభించెను. ప్రత్యర్థు లిద్దరూ ధరావతులను గోల్పోయినారు. కాంగ్రెసు అభ్యర్థి శ్రీ నారాయణమూర్తిగారిని ప్రజలు కలక్టరు బంగళానుండి ఊరేగించి, బహిరంగ సభలో ఆయన విజయమును కొనియాడిరి.

ఘానిఖాన్ విజయం

పెషావర్, డిశంబరు 10 : కాంగ్రెస్ అభ్యర్థి ఖాన్ అబ్దుల్ ఘానిఖాన్ గారు ఈ దినం కేంద్ర అసెంబ్లీకి ఎన్నుకోబడినారు. ఆయనకు 8159 ఓట్లు వచ్చాయి. ఆయన ప్రత్యర్థియైన కౌన్సిల్ అభ్యర్థి కరేషికి 5386 ఓట్లు లభించినవి. ఖాన్ అబ్దుల్ ఘాని అబ్దుల్ గఫార్ ఖాన్ జ్యేష్ఠపుత్రుడు.

ప్రాథమికసభ్యులు

చేర్పించు గడువు హెచ్చింపు

కాంగ్రెస్ సభ్యుల చేర్పించు గడువును కార్యవర్గం 15 నుంచి ఈ నెలాఖరువరకూ పెంచునని కలకత్తా యు. పి. విలేఖరి తెలుపుతూ ఉన్నాడు.

బ్రిటిష్ అధికారుల బెదిరింపులను లెక్కచేయవద్దని నెహ్రూసలహా

ఎన్నికల ఫలితం తేలగానే ప్రజాపరిషత్తును సమావేశపరచాలి

కలకత్తా, డిసెంబరు 10 : "బ్రిటిష్ మంత్రులు, ఉన్నతాధికారులు గావించు బెదరింపులకు ప్రాముఖ్య మొసంగకుడు; శాంతియుతముగా మీ బలమును పెంపొందించుకొనుడు' అని నేటి సాయంకాలము బెంగాలుపుట్టి మైదానములో జరిగిన మహాసభయందుపన్యసించుచు పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు చెప్పిరి. ఇటీవల ప్రభుత్వసభలో ఇండియా మంత్రి గావించి యుండిన ప్రకటనను పురస్కరించుకొని పండిత నెహ్రూగారు పై విధముగా చెప్పిరి. "ఉన్నతోద్యోగుల బెదరింపులకు ప్రజలు భయపడు రోజులు గతించినవి. ఇండియా మనది. కనుక నేడు గాక పోయిన రేపైనను మనమాట నెగ్గవలెను. అహింస విషయమై గాంధిమహాత్ముడు మాట్లాడిన యెడల మనము అర్థముచేసికొనగలము. కాని అహింస విషయమై బ్రిటిషు ప్రభుత్వ మెట్లు మాట్లాడగలదు? బ్రిటను తన సామ్రాజ్యమును దౌర్జన్యముతో నిర్మించుకొనెను, దౌర్జన్యముతోనే దానిని రక్షించుకొనుచుండెను బ్రిటిషు చరిత్ర ఘోషించుచున్నది. స్వాతంత్ర్య సాధనకుగాను బలప్రయోగమునకు గడంగవలెనని భారతీయులు తలచు నెడల, అట్టి బలప్రయోగమునకు గడంగు హక్కు భారతీయులకు కలదు. కాని ఒక శతాబ్దమునుండి వచ్చుచున్న ఉత్తమ భారత సంప్రదాయములను విడనాడవీలు లేదని భారతదేశము జ్ఞాపకముంచుకొనవలెను. పూర్వకాలమునుండి యిప్పటివరకు భారతదేశ మెన్నడు యితర దేశములపై కురాక్రమణ గావించియుండలేదు. ఇరుగు పొరుగు దేశములవారి స్వాతంత్ర్యమును భారతదేశ మెన్నడు హరించి యుండలేదు. యుద్ధకులను మీరు, మీబలమును వృద్ధిచేసికొనవలసియున్నది. కట్టుదిట్టమగు సంస్థలో సంఘటితంచవలసియున్నది. అప్పుడప్పుడు దౌర్జన్యము చేయుటవల్ల మీ శక్తి సామర్థ్యములు శిథిలమగుట తప్ప మరెట్టి ప్రయోజనము వుండదు" అని పండిత జవహర్‌లాల్‌గారు చెప్పిరి.

వేదికకూలినది

ఖంగ్రాపుట్టి మైదానములో బుధ్వారజాతరజిల్లా కాంగ్రెస్‌కమిటీ యాజమాన్యమున జరిగిన ఈసభకు జనము విస్తారముగా

(2 వ పేజి చూడుడు)

భూముల అమరకపు పద్ధతులను సంస్కరించాలి

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక

పరిహారంఇచ్చి జమీందారీ పద్ధతి రద్దు

కలకత్తా, డిశంబరు 11: రాష్ట్రీయ శాసనసభల యెన్నికలలో కాంగ్రెసుపార్టి యొక్క ముఖ్యలక్ష్యములను నిర్వచించడానికలకత్తాలో సమావేశమైన కాంగ్రెసు వర్కింగు కమిటీవారు యెన్నికప్రణాళిక నొకదానిని తయారు చేశారు. దానిలో యీ క్రింది ముఖ్యవిషయములు పేర్కొనబడెను.

1. 1942 ఆగస్టు 8 వ తేదీని అ. భా. కాంగ్రెసు కమిటీ చేసిన తీర్మానమును నేటికిని కాంగ్రెసు సరసా వహించుచునే యున్నది. ఆగస్టు తీర్మానమునే స్వాతంత్ర్యపోరాట మంత్రంగా కాంగ్రెసుజపిస్తూ ఎన్నికలకు నిలబడుతూ ఉంది.

(2) ఈ యెన్నికప్రణాళికను అ. భా. కాంగ్రెసు కమిటీని సమావేశపరచి ఆసమావేశంలో నివేదించుటకు వ్యవధి లేదు. అందువల్ల యీ ప్రణాళికను వర్కింగు కమిటీవారే స్వతంత్రించి ప్రకటిస్తున్నారు.

(3) భారతదేశానికి స్వతంత్ర పరిపాలనాధికారం గల రాష్ట్రీయులతో కూడిన సమాఖ్య ప్రభుత్వం ఏర్పడాలి.

యుక్తవయస్కులైన ప్రతివానికీ ఓటర్లుగా హక్కుండాలి. ప్రాతిపదిక పౌరస్వత్వములన్నియు అట్టి ప్రభుత్వంచే గ్యారంటీ చేయబడవలెను. వెనుక బడియున్న జాతులవారి అభివృద్ధికి తగిన రక్షణలు ఏర్పాటు చేయబడవలెను.

4. స్వతంత్ర భారతదేశ ప్రభుత్వం యిరుగు పొరుగు రాజ్యాలతో మైత్రిని వృద్ధిచేసుకోవాలి. స్వతంత్ర రాజ్యాల ప్రపంచ సమాఖ్య కొరకు భారతదేశం కృషిచేయాలి. దౌర్జన్యరహితమైన సహాయ నిరాకరణ పద్ధతులనే లోకశాంతి రక్షణకు అవలంబించవలెను. సామ్రాజ్యతత్వం పోవాలి. పరాధీనరాజ్యాలు ఉండకూడదు. ఇది ప్రపంచ శాంతి రక్షణకు సాధనము.

(5) అన్నిమతాలవారు సమాన స్వాతంత్ర్యంతో సమరసభావంతో వర్ధిల్లుతూ ఉండవలెననియే కాంగ్రెసు కోరుచున్నది.

(6) వేర్వేరు సంఘములవారు తమ యిష్టానుసారంగా 'వేర్వేరు' ప్రాంతములలో క్రమాభివృద్ధిని పొందుచూ యావద్భారత సమాఖ్యలో అంతర్భాగంగా చేరియుండాలి. అందుకొరకై సాధ్యమైనంతవరకు భాషాభేదములను బట్టియూ విశిష్ట విజ్ఞాన విభేదములకుబట్టియు రాష్ట్రాలను ఏర్పాటు చేయాలి అన్ని రాష్ట్రాలకు స్వతంత్ర శాసనాధికారంగల కొన్ని వ్యవహారశాఖలు నిర్ణయింపబడును. మరికొన్ని వ్యవహార శాఖలు (అనూ రాష్ట్రాల యిష్టాను సారముగా నిర్ణయింపబడును.

ఈ స్వతంత్ర రాష్ట్రము లన్నియు తమంతతాము యిష్టపడి కేంద్ర సమాఖ్య ప్రభుత్వంలో చేరవలెను.

(7) ప్రజలకుతీవనోపాధులను కల్పించి సామాన్య ప్రజల ఆదాయములను హెచ్చించవలెను.

వ్యవసాయ వాణిజ్య పరిశ్రమలను పెంపొందించవలెను.

8. ప్రజాసౌకర్యములను వృద్ధిచేయవలెను.

9. రైతు పెంపలను కమాందారీలను గనులను జ్యోతంకలను భీమా వ్యాపారమును ప్రభుత్వం కంట్రోలు చేయవలెను.

10. యంత్రాగార పరిశ్రమలను ఏతో కొన్ని రాష్ట్రములలోనే వృద్ధిచేయకుండా సర్వత్రా వృద్ధిచేయవలెను.

11. గృహపరిశ్రమలను వృద్ధి చేయవలెను.

12. వ్యవసాయధూములహక్కు భూస్వాములను సర్వతోముఖంగా సంస్కరించాలి.

13, బస్తీలకు గ్రామాలకు అధికంగా పోటీలేకుండా చేయాలి.

14. ప్రభుత్వానికి, రైతుకు మధ్య నేరుగా సంబంధం లుండాలి. అట్టివారిని పరిహార ద్రవ్యమిచ్చి తొలగించాలి. సహకార సంఘపద్ధతిగా వ్యవసాయం సాగించుటకు ఏర్పాట్లు చేయాలి.

వధువు కావలెను

శ్రీ వైష్ణవ బ్రాహ్మణ కులము, కౌండిన్య గోత్రము 38 యేండ్లవయసు, బాగు మైన నిలకడ గలవాడు అభినవ, భార్య చనిపోయినది, పిల్లలులేరు, వివాహమాడుటకు అవకాశములో ఉన్నవరి, అందవంతమైన ఒక వధువుకావలెను. వివరము లకు వాకు నెం. 1557% ఆంధ్రపత్రిక, మద్రాసు వ్రాయుడు.

కావలెను

ఇంగ్లండు అమెరికాలో యోజనీలు మరచి కొనాగోలు చేయబడ్డట్లు గల ఒక సుస్థాపిత మైన ఫరాయితీ యిండియాలో ప్రతి ముఖ్య పట్టణములోను యోజంట్లు కావలెను. జీతములు ఇంగ్లీషులో వ్రాయుడు.

DESAI & Co.
East West Building,
Apollo Street, Fort BOMBAY.

ప్రకటన

కృష్ణాజిల్లా, తిరువూరు తాలూకా పూటుకూరు గ్రామంలోవున్న యస్టేటు వారి స్వంతహక్కు భుక్తములు గల పూర్వ చెరువులో తట్టు భాగములో కొరపొగాకు వేసుకొనుటకు తి 1-4-46 మొదలు 31-3-49 వరకు గల మూడుసంవత్సరములకు కవులుకు యిస్తిమనుచు. కావలసినవారు యీ గ్రామ వార్కు వారివారి మరతులతో తెండర్లు 31-12-45 తేదీలోగా పంపుకోవలెను యీ వేసవికాలములో చెరువులో తట్టులోవున్న తుంగచుట్టలు వగైరాలు తవ్వించుకొని బాగుచేసికొనుటకు అవకాశం వుంచవలని వున్నది.

శ్రీ పూటుకూరు వగైరాయస్టేట్ల జమీందారిణిగారు.

82-ఏ బాంటురోడ్డు, తేనాంపేట పోస్టు, 7-12-45. మద్రాసు.

గ్రామముల విక్రయం

శ్రీ తుని రాజావారి తాలూకు, సాలూరు దరిగున్న పాలిపెంట యస్టేటు బాపతు, యీ దిగువ నాలుగు మెట్టా గ్రామములు మొత్తంగా గాని విడివిడిగాగాని, విక్రయించుటకు స్థిరపరచుటమేవరి గనుక వికరములు కోరువారు శ్రీ తుని రాజావారి ఆఫీసులో తెలుసుకొనగలరు.

1 ఖాళీలి–ఉజ్జాయింపు పరిమితి య1000లు
2 సంతే –ఉజ్జాయింపు పరిమితి య 400లు
3 కక్కి –ఉజ్జాయింపు పరిమితి య 600లు
4 కితలంగి–ఉజ్జాయింపు పరిమితి య 600లు

కంభంపాటి రామనాథం,
దివాను,
తుని, తూ॥ గో॥ జిల్లా. 5-12-45

నోటీసులు

నెల్లూరు సబ్ జడ్జికోర్టులో
No. 632/45 O.S. No. 18/40

వాది—గడ్డం శంకరమ్మ.

ప్రతివాదులు—కమతం రంగమ్మగారు. 1. కమతం రంగమ్మ, 2. కొల్లి రామలింగారెడ్డిగార్లకు యిందువలన తెలియచేయడమేమనగా,

ఈనెంబరున కాబడిన ప్రిలిమినరీ డిక్రీ అనుసరించి ఫయినల్ డిక్రి Pass చేయమని కోరి I. A. No. 951 of 44 రు పిటిషన్ దాఖలుచేసుకుని దరిమిలాన వాది గారు దాఖలుచేసుకున్న షెడ్యూళ్లను అనుసరించి ఫయినల్ డిక్రి ప్యాసుచేయవలని కోరి వాది I.A. 652 of 45 కు పిటిషన్ దాఖలు చేసుకున్నందుకు ప్రతివాదులకు నోటీసునిమిత్తం 21-12-45 తేదీకి అయిదా అయివున్నది. గనుక సదరుపిటిషనుమై మీకు ఆక్షేపణయున్నయెడల వాయిదా రోజు పువయం పడకంటలకు కోర్టుకుహాజరై తెలుపుకోనేడు. లేనియెడల దీని పరోక్షమంగు తీర్మానింపబడునని మీకు తెలుపుచేసి.

(సం) వి. కళ్యాణసుందరం,
వాది ప్లీడరు.

విశాఖపట్నం సబార్డినేట్ జడ్జికోర్టు
S. C. 46/1945.

వాది:—గ్రంధి వెంకటచలపతిరావు.

ప్రతివాదులు:—మట్టా అప్పన్న కవైరా.

To 4 ప్రతివాది మట్టా సింహాచలం పురపు మల్లయ్య సా॥ పిరపల్లి తాలూకా, గోదావరి.

వాది అవిభక్తపు తండ్రిగారగు లేటు గ్రంధి పాపయ్యగారి వద్ద రు. 150-2-0 బరులు పుచ్చుకొని తెల 1-3 100-కి రు 1-0-0 లు వడ్డీతో అనుకూలపత్రి పుకాలంలో యిచ్చుటకు 1 ప్రతివాదిని, 2 to 4 ప్రతివాదుల అవిభక్తపు తండ్రిని, 5 ప్రతివాది భర్తయున్నూ గ్రాయించి యిచ్చిన ప్రోనోటు కాగితాబట్టీమిత్తం దీనిపై కాలపైని వాది పైనెంబరున ఆక్షేపణ చెప్పియున్నాడు. సదరు దావా తేదీ 29-12-1945 దీకి వాయిదా అయివున్నది కావున ఆక్షేపణ యున్నయెడల ఆక్షేపిని సదరు 10 నంబరుకు కోర్టులో హాజరు చేసుకొనవలెను.

విశాఖపట్నం 6-12-45. } M.R.R మాధవరావు వాదిపక్షీలు.

గంటల పంచాంగం

పార్థివ సం॥ మార్గశిర శు॥ అష్టమి 1945 సం॥ డిశం 12 బుధవారం
బు॥ అ రా11-36పూభా రా12-4వర్జ్యం
ఉ 7-1 మి 8-34 కు.
శు॥ నవమి డిశం 13 గురువారం
సు॥ న రా9-45 ఉభా రా10-52 వర్జ్యం
ప 9-9 మి 10-40 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ మార్గశిర శు॥ అష్టమి
బుధవారము

పరస్పర విరుద్ధ భావములు

"మనఅందరి లక్ష్యముఒకటే–భారత స్వాతంత్ర్యము, భారత క్షేమం. వివిధపక్షముల మధ్య అంగీకారము కుదురుట అసాధ్యమని విశ్వసింపజాలను, అది అంత కష్టమైనదనీ తలంచను. అన్ని పక్షములవారు,సద్భావంతో సహనంతో, ప్రపంచజ్ఞానం కలిగి మెలగితే ఏదీ అసాధ్యం కాదు, కష్టంకాదు." అని రాజప్రతినిధి వేవెలు ప్రభువు దేశములోని విభేదముల గురించి తెలిపెను. ఒకవంక ఈ సమస్య ఇంత సులభమైనదిగా వర్ణించుచూ, ప్రధాన సమస్యమీద అందరికీ ఏకీభావమున్నదని గుర్తించుచూ కూడ మరొకవంక విభేదములను పెద్దవిగ చూపి భారత సమస్యకు అడ్డంకుగ నున్నదని చెప్పుచుండిరి. ఈ విధానము బ్రిటిషు రాజనీతిజ్ఞుల ప్రచార చాతుర్యమునకు తార్కాణము, "భారతీయులు తమ రాజకీయ స్వాతంత్ర్యమును పొందవలెనని, తమ కిష్టమగు ప్రభుత్వమును గాని, ప్రభుత్వములనుగాని, ఏర్పాటు చేసికొనవలెనని, బ్రిటిషు ప్రభుత్వము, ప్రజలు మనస్ఫూర్తిగా అభిలషించుచున్నారు. అయితే ఈ సమస్యకు కొన్ని ఇబ్బందులున్నవి. ఈ సమస్య చిన్న సమస్యకాదు" అని చెప్పుటలో ఈ సమస్య పరిష్కారము "కష్టమని విశ్వసింపజాలను" అన్నట్లైన పేర్కొనిన మాటల ఆంతర్యమును చెడగొట్టుచున్నది. వెనుక పాకిస్థాన్ వంటి శస్త్రచికిత్స క్షేమకరము కాదని, గడచిన 30 సంవత్సరములందు జరిగిన సంఘటనలు భారత దేశ రాజ్యాంగమేదైననూ, రక్షణ విషయమున దేశమున కంతటికీ ఒక ఏర్పాటు ఉండవలె ననునది ఋజువైనదని చెప్పిరి. అంతేగాక భారత శాసనసభల సమావేశమున నిచ్చిన ఉపన్యాసములో దేశ ఐక్యత అవశ్యకతను గురించి కూడ నొక్కి చెప్పిరి. నాజా విధముగ చెప్పి నేడు "భారతీయులు తమ కిష్టము వచ్చిన ప్రభుత్వమునుగాని, ప్రభుత్వములనుగాని ఏర్పరుచుకొన బ్రిటిషు ప్రభుత్వము అభిలషించుచున్నదని ప్రకటించుటలో గల తాత్పర్యము వేరుగ చెప్పనవసరములేదు. ఇది విభేదములను ప్రోత్సహించుటకు ఉద్దేశింపబడినది తప్ప వేరు కాదు. బహుశః సిమ్లా సమావేశ అనంతరము, వేవెలు ప్రభువు బ్రిటిషు ప్రభుత్వము భారత ఐక్యతను గురించిన తమ విశ్వాసములను మార్చుకొనినేమో తెలియదు. భారత దేశమునంతను ఏక పరిపాలన క్రిందకు తీసికొని రాగలుగుట బ్రిటిషు పరిపాలనా విశేషమని చెప్పుకొనుచుండిరి. తమ పరిపాలనా కాలము ముగియవచ్చు సరికి తాము సాధించిన దానిని నిర్మూలించుటకు సమకట్టినేమో తెలియదు. లేక ఇతర ప్రాంతములలో సమస్యాపరిష్కారమునకు అనుకూలముగ నుండుటకు, భారత ఐక్యత విచ్ఛేదమునకు సిద్ధపడినేమో అని ఊహించుటకు అవకాశము కలదు.

ఈవిధమైన పరస్పర విరుద్ధ భావములే బ్రిటిషు వర్తకరక్షణ విషయమున వేవెలు ప్రభువు ఉపన్యాసములో సుస్పష్టమగుచున్నవి. ఈ మధ్య జాతీయపథక నిర్మాణసంఘమువారు తమ నివేదికలో విదేశ పెట్టుబడిదారుల సహాయము అప్పరూపకముగ తప్ప, వారిని భాగస్వాములుగ చేర్చుకొనకూడదని చేసిన సూచనకు, అసోసియేటెడ్ చేంబరు సంఘాధ్యక్షునికి కించ కలిగినది. ఇప్పటి భారత ప్రభుత్వముకూడ ప్రస్తుత రాజ్యాంగ చట్టములో తమకు (బ్రిటిషువర్తకులకు) అనుకూలముగనున్న రక్షణలను తప్పించి ప్రవర్తించే సూచనలు కనబడుతున్నవనీ, దానికి తార్కాణముగ ప్రభుత్వప్లానింగ్ డెవెలెప్ మెంటు సభ్యుడు ఒకసందర్భములో చెప్పిన ఈ క్రింది వాక్యములను పేర్కొనెను. "రాజ్యాంగచట్టములో ఈఏర్పాట్లు ((బ్రిటిషువర్తక రక్షణలు) ఉన్నంత వరకు భారత పరిశ్రమాభివృద్ధి నిరాటంకముగ జరుగుటకు వీలులేదు." విదేశ ధన సహాయమును ఆహ్వానించి, పరిశ్రమలలో వారికి భాగమివ్వకూడదని కాంగ్రెసు పథకనిర్మాణ సంఘమువారి సూచనయొక్క తాత్పర్యముగాని, సర్ ఆర్దేషిర్ దళాల్ గారి వ్యాఖ్యానముయొక్క తాత్పర్యము గాని వీరు సుహృద్భావముతో గ్రహించినట్లు లేదు. బ్రిటిషువర్తకుల పరిశ్రమలకు ఇంతవరకు లభించిన ప్రత్యేకసదుపాయములు భారతపరిశ్రమల అభివృద్ధికి నిరోధకముగ నున్నవని నేడు వేరుగ చెప్పనవసరము లేదు. అసోసియేటెడు చేంబర్సు అధ్యక్షుడు సర్ రెక్వికి హాజోగారు చెప్పినట్లు బ్రిటిషు పారిశ్రామికులు నిజముగా ఈ ప్రభుత్వ రక్షణలమీద ఆధారపడి యుండకపోయినట్లయితే ఆ రక్షణ నిర్మూలనముకుగాని, వాటినిగురించిసర్ ఆర్దేషిర్ దళాలు విమర్శనుగురించిగాని, అభ్యంతరము తెలుప నవకాశములేదు. బ్రిటిషు పెట్టుబడులకు ఈ దేశములో కల్పింపబడునట్టి అభ్యంతరములు ఇతర సామ్రాజ్య దేశములలో భారత వ్యాపారమునకు వర్తింపబడవలెనని సర్ రెన్‌విక్ హాజోగారనుచున్నారు. తమకే క్షేమకరమైన దానిని ఆ దేశ ప్రజలు నిర్ణయించెదరు. దానికి సర్ రెన్‌విక్‌గారి సూచనల నవసరము. బ్రిటిషు వర్తకము పరిశ్రమలు భారతదేశమున పెంపొందవలెననిన భారత ప్రజల సద్భావము లో దానిని సాధించవలెనుగాని, తమకున్న రాజ్యాధికారమునుపురస్కరించుకొని సదుపాయములు పొంద ప్రయత్నించుటవల్ల ప్రయోజనములేదు. "చట్టములోని రక్షణలకన్న, సద్భావము, మిత్రబాంధవ్యములు ఎక్కువ ప్రాముఖ్యమైనవని" వేవెలు ప్రభువు చెప్పుటవల్ల ఆయన పైవిషయమును గుర్తించి నడచుకొనుటకు వీలులేకుండ రాజ్యాంగ చట్టము మొత్తము మారి బ్రిటను భారత దేశములకు వ్యాపార ఒడంబడిక జరిగేవరకు బ్రిటిషు వర్తకులకున్న రక్షణలు తొలగింపబడవు" అని చెప్పెను. వేవెలు ప్రభువు సూచించిన ఈ రెండు పనులు జరుగు సరికి పుణ్యకాలము కాస్త నెడలిపోవుట తథ్యము. అప్పటికి యుద్ధకారణముగా పెనుకబడిన బ్రిటిషు వర్తకము విజృంభించి భారత పరిశ్రమను నిస్సహాయస్థితియందుంచక మానదు. అందువల్ల భారతీయులు ప్రధానపరిశ్రమలను తమపెట్టుబడితో నిర్మించి నిర్వహించి పెంపొందించుకొనుటకు అపేక్ష స్వాభావికమని వేవెలు ప్రభువు సానుభూతితో పరిగణించినను ప్రయోజనముండదు. భారత రాజకీయ సమస్యా పరిష్కారమునకు అంగీకారమునకు రావలసినవారు ఏవరెవరో పేర్కొనుచున్నూ, వేవెలు ప్రభువు ఈ విధముగ చెప్పెను. "చివరకు బ్రిటిషు ప్రభుత్వము బ్రిటిషు ప్రజలు ఉన్నారు. భారత దేశమునకు, స్వాతంత్ర్యము ఇవ్వవలెనని, అత్యంతమైన కోరికతోనూ, ఆతురతోనూ ఉన్నామని పునరుద్ఘాటన చేయుచున్నాను. అయితే ఏదో సమంజసమైన ఒక ఒడంబడికను కుదిర్చిగాని, మా బాధ్యతలను వదలమని, వదలజాలమని చెప్పవలసియున్నది". ఈ సమంజసమైన ఒడంబడికనుకుదుర్చుటలో బ్రిటిషువారికి, భాగము బాధ్యత ఉండును కాబట్టి, బ్రిటిషు వర్తకమునకు, వాణిజ్యమునకు పరిశ్రమకు ప్రముఖస్థానము ఏర్పడునట్లు వారు జాగ్రత్త పడెదరు. రాజకీయముగా ఇచ్చిన దానికి ప్రతిగా, ఆర్థికముగా తమ పూర్వాధిపత్యమును నిలుపుకొనుటకు బ్రిటను ప్రయత్నించితీరును. లేని యెడల భారతరాజ్యాంగ నిర్మాణములో బ్రిటిష్ ప్రజలకు ప్రమేయ మేమున్నది? భారత నాయకులు దానివిషయమున అప్రమత్తులై యుండవలెను.

పర్షియాలోని విదేశీయ సేనలు

వెడలిపోవాలని పర్షియన్ ప్రధాని కోరిక

టెహరాన్, డిశంబరు 10: యుద్ధము ముగిసి కొంతకాలమైనది గనుక మాడు అక్రమిత రాజ్యాలు పర్షియాలో తమ సేనలను యింకా ఉంచవలసిన అగత్యం తీరిపోయినదనియు అందువల్ల విదేశీయ సేనలు పర్షియాను తప్పక ఖాళీచేయవలెననియు, పర్షియా ప్రధాని యం. ఇ. బ్రహీంమహీమీగారు యీ వారం పత్రికా ప్రతినిధులతో చెప్పారు. పర్షియా దేశానికి సోవియటు ప్రభుత్వంతో స్నేహ సంబంధాలను పెంపొందించుకోవాలనే అభిలాష చాలా ఉన్నదనికూడా వారు తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించుటకు మార్గమును మిత్రరాజ్యాలు సూచించగలవనియు అగ్రరాజ్యాలు పర్షియాతో గల ఒడంబడికలను త్రోసిపుచ్చవనే విశ్వాసం పర్షియా ప్రభుత్వానికి ఉన్నదనియు ఆయన అన్నాడు. (రాయిటరు)

నీటివసతి కల్పించాలి

పొన్నేగిరాలూకా సత్యవేడులో ఈ 5 న ఇ. వేణుగోపాలరెడ్డిగారి అధ్యక్షతన సత్యవేడు ఫిర్కా కిసాన్ కాంగ్రెస్ స్థాపింపబడింది. ఫిర్కాలో నీటివసతులు బొత్తిగాలేవు. పెద్దచెరువులు కాలువలు మున్నగువాటికి ఆనకట్టలుకట్టి నీటివసతి కల్పించాలి అని ప్రభుత్వవారినికోరారు. కాంగ్రెస్‌ధరన నిర్మాణానికి స్థల, ధన చందాలు చేయాలని అందరినీ కోరారు. జెయిల్లలో మగ్గుతున్న రాజకీయ ఖైదీలను వెంటనే విడుదలచేయాలి. ఆ. హిం. ఖైద్ ముద్దాయిలను వివారణలేకుండా విడుదలచేయాలి అని తీర్మానించారు.

ఏప్రిల్ మొదటివారాన కాంగ్రెస్ మహాసభ

1 వ పేజీ తరువాయి

తన కాంగ్రెస్ మహాసభాధ్యక్షుని ఎన్నికపూర్తికావలెనని సభవారు నిర్ణయించిరి.

వర్కింగ్‌కమిటీ, అ. భా. కాం. కమిటీ, కాంగ్రెస్ మహాసభ ఏప్రిల్ మొదటివారమున జరుగును.

కొన్ని రాష్ట్రములలో రాష్ట్రీయ ఎసెంబ్లీల ఎన్నికలు నూర్చి మధ్యభాగము వరకు జరుగుచుండుటచే, ఈ ఎన్నికల సంరంభములో జిల్లా, రాష్ట్రీయ కాంగ్రెస్ కమిటీల ఎన్నికలు జరుపులో ప్రతిబంధకములు కలవని కొన్ని రాష్ట్రీయ కాంగ్రెస్ కమిటీలు విజ్ఞప్తి గావించెను. ఈ విజ్ఞాపనములను వర్కింగు కమిటీవారు విచారించిరి. కాంగ్రెస్ మహాసభను ఏప్రిల్‌లో జరుపక పోయినయెడల రాబోవు చలికాలమువరకు ఆపియుంచవలసివచ్చునని, ఇట్లు ఆపియుంచ వీలులేదని సభవారు తలచి, తదభిప్రాయానుసారము ఏప్రిల్ మొదటివారములో కాంగ్రెస్ మహాసభ జరుప నిశ్చయించిరి.

తమిళనాడుకు అసఫాలీ

మద్రాసుకువెళ్లి, మద్రాసు రాష్ట్రీయ పార్లమెంటరీ బోర్డు నిర్మాణమునకు సంబంధించిన సమస్యలను పరిష్కరించవర్కింగు కమిటీవారు అసఫాలీగారిని నియమించిరి. తమిళనాడు కాంగ్రెసు వారులలో యథాపూర్వముగా ఐకమత్యమేర్పడునట్లు చూచుటయు, రాబోవు రాష్ట్రీయ ఎసెంబ్లీ ఎన్నికలలో వారు తమ సాధన సంపత్తి యంతటితో గుపనిచేయునట్లు చూచుటయు అసఫాలీగారి కర్తవ్యమై యుండును.

పండిత జవహర్లాల్ నెహ్రూగారిని దక్షిణ భారతదేశమునకు పంప మొదట వర్కింగ్ కమిటీవారు సంకల్పించియుండిరి. కాని నెహ్రూగారికి బర్మా మలయూ పర్యటనముల వంటి అనేక పనులుండుటచే, అసఫాలీగారిని మద్రాసు పంప నిశ్చయించిరి. అసఫాలీగారు వెంటనే మద్రాసుకు బయలుదేరునని తెలియుచున్నది.

కాంగ్రెసు : అహింస

అహింసా సిద్ధాంతము నాధారముచేసికొని దేశమునందలి రాజకీయ పరిస్థితులను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీవారు మూడు రోజులనుండి దీర్ఘముగా చర్చించుచున్నారు. కొన్నివారములుగా, భా. జా. సేన తాలూకు ప్రదర్శనములు ప్రారంభమైనప్పటి నుండి, కాంగ్రెసువారు అహింస కొనసాగుచున్న ప్రాముఖ్యము తగ్గుచుండెనని, అహింసా సిద్ధాంతమునకు వ్యతిరేకమైన భావములు ప్రబలుచుండెనని కొంతమంది వర్కింగ్ కమిటీ సభ్యులు తలచుచున్నారు. ఈ సమస్యను గూర్చి రెండురోజుల క్రిందట కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడును, యింకాకొంతమంది సభ్యులును ప్రస్తావించిరి. దేశమునందలి ప్రజాభిప్రాయము కాంగ్రెసువారి అహింసా సిద్ధాంతమునకు ప్రతికూలంగా మారుచుండెనని ఈ పోకడను అరికట్ట సమర్థమైన చర్యలను కాంగ్రెసు వైకొనుటవసరమని కొంతమంది సభ్యులు చెప్పినట్లు తెలియుచున్నది.

వర్కింగ్‌కమిటీ సభవారి ఈ అభిప్రాయమే సర్దార్ పటేలు, పండిత నెహ్రూగారల ఉపన్యాస వైఖరిలో ప్రతిబింబించినది. శనివారంరాత్రి ఆజాద్ హింద్ ఖైజువార ప్రారంభోత్సవ సమయమున ఉపన్యసించుచు ఈ యిరువురు మహానాయకులు కాంగ్రెసువారి అహింసా సిద్ధాంతమును పునరుద్ఘాటించిరి. ఈ ఉపన్యాసములు ఆనాడు ఉదయము వర్కింగ్ కమిటీలో జరిగిన చర్చల ప్రత్యక్ష ఫలితమని చెప్పుచున్నారు. ఇందు విషయమై సభవారు ఆనాడు ఉదయము నిర్ణయమునకు రాజాలకపోయిరి. మహాత్ముని సమక్షమున యింకా చర్చింప వారు నిశ్చయించిరి. నిన్న మహాత్ముని మానదిన మునటచే కమిటీవారు నేడు సోదేబ్రూరులో మహాత్ముని కుటీరమందు సభ జరిపి సమస్యను చర్చించిరి. గాంధిమహాత్ముడు కాంగ్రెస్ మహాసభాధ్యక్షునియొక్కయు, ఇతర వర్కింగ్‌కమిటీ సభ్యులయొక్కయు అభిప్రాయములతో యేకీభవించెనని, కాంగ్రెసువారి అహింసా సిద్ధాంతమును పునరుద్ఘాటించు తీర్మానము నొకదానిని కమిటీవారు గావింపవలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పెనని తెలియుచున్నది. రాజప్రతినిధిని కలిసికొన మహాత్ముడు కలకత్తా వెళ్లవలసి యుండుటచే చర్చ సమాప్తము కాలేదు. ఈ సమస్యను చర్చించుటకు వర్కింగు కమిటీవారు మరల రేపు మహాత్ముని కుటీరములో సమావేశ మగుదురు. ఇందు విషయమై సభవారు ఒక తీర్మానమును జారీ చేయుదురని అనుకొనుచున్నారు.

ఆజాద్ హింద్ ఫౌజ్ విచారణలు

ఇంఫాలు యుద్ధంలో ఆ. హిం. ఫౌజు ప్రసక్తి

మరికొందరు జపాను ప్రముఖుల సాక్ష్యం

లాల్‌ఖిల్లా (ఢిల్లీ) డిసెం 10 : 1944 సం॥లో ఇంఫాలువద్ద జరిగిన యుద్ధమూలంగా జపానుసేనలున్నూ ఆ. హిం. ఫౌజు పటాలములున్నూ బర్మాలో నుంచి ఇండియాలోనికి ప్రవేశించారు. ఇంఫాలు దండయాత్రకు సన్నాహములు చేసిన జపానుసేనానియగు మేజరు జనరలు కౌటకూరా నేడు లాల్‌ఖిల్లాలో కాప్టెను షానవాజు, ఢిల్లాను, షెహగాలుగార్ల కేసులో సాక్ష్యమిస్తు యీ క్రింది విషయములను చెప్పిరి. మేజరు జనరలు కౌటకూరాగారు జపానుభాషలోనే ధారాళంగా మాట్లాడుచు హస్తవిన్యాసములతో సహా పూనసచ్చినట్లుగా అనేక విషయాలు వివరంగా చెప్పారు.

యుద్ధం జరిగేటప్పుడు మాత్రము ఆ. హిం. ఫౌజు జపాను సేనాని ఆధిపత్యము క్రిందనే ఉంటుంది. పోరాటము ముగిసినప్పుడున్నూ యుద్ధసంబంధము లేనప్పుడున్నూ, ఆ. హిం. ఫౌజు స్వతంత్రంగా జపాను సేనానుల ఆధిపత్యంతో నిమిత్తం లేకుండానే ఉంటుంది. ఉభయసేనలు కలిసి ఏ ప్రాంతము పైనను జయించి ఆక్రమించినట్లయినే, ఆ ప్రాంతము ఆ. హిం. ఫౌజుకే వశపరచబడునను. ఏదైనా వర్తిసాన్తు యుద్ధసమయంలో వశపరచుకొన్నట్లయితే అదికూడా ఆ. హిం. ఫౌజుకే ఒప్పజెప్పవలెను. ఈ విధమైన ఒడంబడికతో ఆ. హిం. ఫౌజు జపాను సేనాపతి ఆధిపత్యము క్రింద జపానుసేనలతో కలిసి యుద్ధరంగంలోనికి దిగియుండెను.

ఇంఫాలు యుద్ధములో ఏ ప్రాంతమునందు ఆహింఫౌజు ఉంచబడెనో, ఏ ప్రాంతమునందు జపానుసేన ఉంచబడెనో చూపిస్తూ ఒక పటమునుకూడా కౌటకూరాగారు గీసి చూపించారు.

కౌటకూరాగారికంటె ముందుగా 1. రెండోసవాడా, 2. టి. హచియా అనే ఇద్దరు జపాను ప్రభుత్వ ప్రతినిధులు సాక్ష్యమిచ్చారు. సవాడాగారు ఇంగ్లీషులోనే సాక్ష్యమిచ్చారు.

సవాడాగారి సాక్ష్యము

సవాడాగారు సాక్ష్యమిస్తూ ఈ క్రింది విషయములను చెప్పిరి :

నేను 1914 సం॥ అక్టోబరునుంచి 1945 సం॥ మే మాసంవరకు జపాను ప్రభుత్వ విదేశాంగ వ్యవహార సహాయ మంత్రిగా నుంటిని. 1944 సం॥ నవంబరు మాసంలో ఆజాదుహిందు ప్రభుత్వస్థానమద్దజపాను ప్రభుత్వ ప్రతినిధిగా నుండుటకు టి. హాచియాను నియమించితిమి. అతడు 1945 సం॥ మార్చి నెలలో రంగూనుకు చేరెను. అటనే ఆజాదు హిందు ప్రభుత్వ మేర్పాటు చేయబడియుండెను.

అంతట సవాడాగారిని ప్రాసిక్యూషను తరఫు న్యాయవాది యగు ఇంజనీరుగారు క్రాసుపరీక్షచేయగా సవాడాగారీ క్రింది విషయములను చెప్పిరి :

హాచియాగారిని రంగూనులో జపాను ప్రభుత్వ ప్రతినిధిగా నియమిస్తూ జపాను గెజెట్టులో ప్రకటింపబడెను. నేనే అతనిని ఆపదవికి నియమించాను. ఆ గెజెట్టు ప్రతి నావద్ద యిప్పుడు లేదు. అతడు రంగూనులో ఆపదవి స్వీకరించిన పిమ్మట నాకు కొన్ని ఉత్తరాలు రంగూనునుంచి వ్రాసినాడు. కాని ఆ ఉత్తరాలు ఇప్పుడు నావద్ద లేవు. అవి టోకియో నగరంలో ఉన్నాయి. హాచియాను రంగూనుకు జపాను ప్రతినిధిగా పంపినప్పుడు అట్టి ప్రతినిధి పదవిని అతనికి యిచ్చినట్లుగా జపాను చక్రవర్తి సంతకంచేసిన అధికార ప్రదాన పత్రములు అతనికి యివ్వబడెను. హాచియాకు యీ అధికార ప్రదాన పత్రములు 1945 సం॥ మే మాసంలో జపానునుంచి పంపబడెను. కాని అవి అతనికి అందలేదు. ఏప్రెలు 30 తే జపాను సేన రంగూను ఖాళీచేసి వెళ్లిపోయెను. బ్రిటిష్ సేన రంగూనులో మే 3 తేదీ ప్రవేశించిన సంగతి నాకు తెలుసు. సుభాషుచంద్రబోసుగారే ఏప్రెలు 24 తే రంగూను విడిచి వెళ్లిపోయినారు. హాచియాగారు కూడా ఏప్రెలు మాసాంతమునకు సుమారుగా రంగూనునుంచి వెళ్లిపోయినారు.

రంగూనునుంచి బయలుదేరిన హాచియాగారు బాంకాకునకు వెళ్లిరి. ఆగస్టుమాసం మధ్యభాగంవరకు ఆయన అక్కడనే ఉన్నారు. బాంకాకునుంచి అతనివద్దనుంచి ఏమీ ఉత్తరాలు మాకు రాలేదు. హాచియాగారికి అధికార ప్రదానపత్రములు చేరకపోయినప్పటికి రంగూనులో ఆ పదవిలోనే వారు వ్యవహరించారు.

హాచియాగారి సాక్ష్యం

హెమారో హాచియాగారు సాక్ష్యమిస్తూ యిలా చెప్పారు.

బెదరింపులకు భయపడవద్దు

(1-వ పేజీ తరువాయి)

వచ్చిరి. పండితుని ఉపన్యాసానంతరము జనసమూహము వేలకొద్దిపుష్పములతో సుకొనిరి. ఈ కొనియాడుచేర చేర మూలిపోయెను. వేలకొద్దీ యెత్తయిన పీఠములూపవన్న పండిత జవహర్లాల్ గారికి గాయములు తగులలేదు. దాదాపు 400 మంది క్రింద పడిపోయిరి. వేలకొద్దీ జనసమూహం కూడ చక్కటివెత్తుగా నుండుటవల్ల యెవ్వరికి గొప్ప గాయములు తగులలేదు. పాలముండికి-పిరిలో కొందరు పత్రికాప్రతినిధులుకూడ కలరు-స్వల్ప గాయములు తగిలెను. ఆ. ప్రె.

ఎన్నికలైపోవు వరకు గొప్ప పరివర్తనలు జరుగవు

కలకత్తా, డిసెంబరు 10: కాంగ్రెసువారికిని, ఉన్నతి బ్రిటిషు ప్రభుత్వాధికారులకును మధ్య జరుగుచున్న సంభాషణలను ప్రజలు విపరీత ప్రాముఖ్య మొసంగుట నాకు ఆశ్చర్యము కలిగించుచున్నది. ఎన్నికలైపోవువరకు గొప్ప రాజకీయ పరివర్తనలేమియు జరుగవు అని పండిత జవహర్లాల్ నెహ్రూగారు చెప్పిరి. ఈ సంభాషణల సమయమున కాంగ్రెసు నాయకులు తమ అభిప్రాయములను బ్రిటిషు ప్రభుత్వ ప్రతినిధులకు తెలియజేసిరి. అంతియే అని నెహ్రూగారనిరి. ఎన్నికలైన వెంటనే భారతి ప్రభుత్వ అంగనిర్మాణమును నిర్ణయించుటకు ప్రజాప్రతినిధి పరిషత్తును యేర్పరుపక తప్పదని, ఆలస్యము భారతప్రజలు సహింపరని పండితుడు నొక్కి చెప్పెను. భారతప్రజల ఉత్సాహాతిశయము హెచ్చుచుండెనని అది పొంగి పొరలకుండచేయుట దుస్సాధ్యమని పండితుడు చెప్పెను. బ్రిటిషు ప్రభుత్వమువారు త్వరగా భారతదేశమును వదలివెళ్లరు కాని వారు వెళ్లుటే నిశ్చితముగా నేను నిర్ణయించవలెను అని పండితుడనెను.

భారతదేశమునకు రానున్న పార్లమెంటరీ రాయబారవర్గమును గూర్చి ప్రస్తావించుచు 'భారతదేశము విషయమై వారికి తెలియనిదేమున్నది' అని పండితుడనెను.

బ్రిటిషు ప్రభుత్వమువారు అనుమతింపగానే బర్మా, మలయా దేశములకు, అమెరికాకు గూడ వెళ్లతాము సిద్ధముగానున్నట్లు పండితుడు చెప్పెను.

భారతదేశములో గొప్ప పారిశ్రామికాభివృద్ధి జరుగనున్నది. స్టర్లింగ్ నిలువల విషయమై భారత పారిశ్రామికాభివృద్ధికి చాలా అవసరము. స్వాతంత్ర్యము వచ్చిన తరువాత కొంతకాలమువరకు రాజకీయ, సాంఘిక, ఆర్థిక సంబంధమైన విప్లవములు జరుగవచ్చును. కాని వీని నన్నిటిని భారతదేశము శాంతియుతముగా పరిష్కరించుకొనగలదును. ప్రపంచములో శాంతి యేర్పడుటకు అమెరికాకు అభిమతమగుటచే, భారతదేశముయొక్క తోడ్పాటుకై అమెరికా ఆశించును. ప్రపంచ రాజకీయములలో భారతదేశము ప్రాముఖ్యము వహించును! అని పండితుడనెను. అ. అ. ప్రెస్

నేను 24-8-45 తేదీకి రంగూను చేరాను. రంగూనులో ఆజాదు ప్రభుత్వపు విదేశాంగమంత్రియైన భాబ్జీగారిని సందర్శించాను. ఈ ఆజాదు హిందు ప్రభుత్వము కూడా తన కార్యాలయమును రంగూను నుంచి బాంకాకునకు మార్చినది. అప్పుడు నేను బాంకాకునకు చేరితిని. నన్ను రంగూనుకు జపాను ప్రతినిధిగా వెళ్లవలసినదిగా కోరుచు జపాను ప్రభుత్వము నాకొక ఆర్డరును జారీచేసింది. అది నాకు టోకియోలో ఉండగా అందజేయబడెను. ఆజాదు ప్రభుత్వమునేడు తాత్కాలిక అధికార విషయ గనుక, నాకు ఆధికారము నిచ్చుచున్నము క్త్యారు నామాకాగితములు అవసరం లేదని జపాను ప్రభుత్వమువారు అన్నారు. కాని అటు పిమ్మట నాకు ముక్త్యారునామాలు పంపబడుచున్నవని ఒక టెలిగ్రాము టోకియో నుంచి రంగూనుకు చేరెను. భాబ్జీగారిని, అయ్యంగారిని ఒకసారి నేను సందర్శించాను. వారి రిజర్వు కూడా నా ఆఫీసుకు ఒకసారి వచ్చి నన్ను సందర్శించారు. రంగూనులో సుభాషుచంద్రబోసుగారిని నేను చూడలేదు. నాకు జపాను ప్రభుత్వముయొక్క ముక్త్యారునామాలు లేవనే కారణంచేత బోసుగారు నాకు సందర్శనం యివ్వలేదు. ఆ విషయమును కర్నలు భాబ్జీగారు నాకు ముక్త్యారునామాలు పంపబడెనని జపాను ప్రభుత్వము నాకొక టెలిగ్రాం పంపినది. ఆ టెలిగ్రాం నావద్ద లేదు. బాంకాకులో ఉండగా ఆ టెలిగ్రాం నాకు అందినది. మే నెల ఆఖరునో జూను ప్రారంభంలోనో ఆ టెలిగ్రాం అందినది. ఆజాదుప్రభుత్వ కార్యస్థానము రంగూను నుంచి బాంకాకునకు మార్చబడినదనే సంగతి నాకు బాంకాకులో కర్నలు భాబ్జీగారు చెప్పారు అని భగులాభాయి దేశాయి

ఒక అద్భుత సృష్టి

మ్యూజిక్ ఉంగరం

ఇది యింద్రజాల మహిమతో తయారు చేయబడింది. ఈ ఉంగరం ధరిస్తే అన్ని విషయాలలో జయం కలుగుతాయి. గుప్త గ్రహములు బాగుపడుతాయి. మీకిష్టమైన యితరులు వశ్యులగుదురు. ప్రేమ, వ్యాజ్యము, ఉద్యోగములలో జయము కలుగును. చాలధనము సంపాదించెదరు. ఇది అంగరక్షగా పని చేయును. ఒకసారి వాడితే దీని అద్భుత ఫలితములను మొదటి రాత్రికే చూడగలరు.

ధర రు. 2-4-0, పోస్టేజి అ. 12 లు.

7 (2-102)

Prof. J. P. GUPTA,
Beet No. 39, LAHORE.

డా॥ నారూగారికి ప్రశంసాలేఖ

వి. వి. పిళ్ళ,
గిడ్డంగిపేట, మదరాసు.

పదేండ్లనుండి నేను బలహీనతవల్ల బాధపడుచున్నాను. మద్రాసులోను యితర చోట్లను అనేకమంది డాక్టర్ల చికిత్సను పొందినాను. ప్రయోజనం లేకపోయింది. ఆశలన్నిటిని వదులుకున్నాను. ఆఖరు ప్రయత్నంగా డా॥ నారూను చూడమని నా స్నేహితులూ బంధువులు స్వానుభవంమీద సలహా యిచ్చినారు.

పునర్ యౌవనమును చేకూర్చుటలో స్పెషలిస్టు అయిన డాక్టరు నారూగారిని చూచినాను. ఇతరులలో గత అనుభవమును బట్టి మొదట నమ్మలేకపోయినాను. తీర్థముగా ఆలోచించినమీదట డా॥ నారూగారిని చూచినాను. ఇప్పుడు హాయిగా వున్నాను.

డాక్టరు నారూ గారికి చాల కృతజ్ఞుడనై వున్నాను. నా ప్రాణమును కాపాడిన డా॥ నారూగారి కృతజ్ఞతకు బదులుగా, నాలాగ బాధపడుచున్న ప్రతివారిని డా॥ నారూ గారితో సంప్రతించవలెనని గట్టిగా శిఫారసు చేయుచున్నాను. డాక్టర్ నారూ ఆస్పిటల్, 21 బ్రాడ్వే, మదరాసు. నారూ ఆస్పిటల్ 233, అవన్యూరోడ్ (సెంట్రల్ స్టేషన్ దగ్గర) బెంగుళూరుసిటీ. సంప్రదింపు వేళలు: ఉ॥ 8 నుండి 12 గంటల వరకు; సా॥ 4 మొదలు 8 గంటలవరకు. ఆదివారాలు శలవరోజులలోగూడ తెరవబడును. జబాబుకు కిళ్ల అంటించిన కవరు పంపుడు. చికిత్స రహస్యముగా వుంచబడును.

విరేచన బద్ధకం

ఉపేక్షిచియవద్దు

1. ఆలసట
2. చిరాకు
3. పన్నుగిలుట
4. నులిమముమీద మూడతెలు
5. చర్మముమీద పొక్కులు
6. నోటి దుర్వాసన
7. తలనొప్పి
8. తలదిమ్ము
9. కడుపునొప్పి
10. శరీరతత్వము బలహీనపడుట.

వీటి, ఇంకా యితర జబ్బులకు కారణమగును విరేచనబద్ధకమును పోగొట్టి దానివల్ల కలుగు యితర జబ్బులను నివారించుటకు మీరు అధారపడదగినది

కాస్టఫీన్ మాత్రమే

అది తీపిగానుండు చూడుడు
బిళ్ళలు కాని బిళ్ళలు.

CASTOPHENE

C. 3

ఇండియన్ బ్యాంక్ లి.

హెడ్ ఆఫీసు:
"ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్స్"
నార్త్ టంబరోడ్, మదరాసు.

బ్రాంచీలు:
కుంభకోణం, త్రిప్లికేన్, పైలాపూరు, యెగ్మూరు, కాళిగరాయనగర్, మౌంటురోడ్డు, పరశవాకం బొంబాయిలోను, మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనస్థలాల్లో బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.

కాలిచేసి, చందా చేయబడిన

మూలధనము	రు.	18,71,300
నిల్వలు మూలధనము	..	41,09,478
నిలువుధనము	..	56,15,000
30-6-45 తేదికి డిపాజిట్లు		12½ కోట్లు

అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారము చేయబడును. బడ్జెటులకు బ్యాంకు యే ఆదినుండైనప్పటి నెలవు కలదు.

ఎస్. గోపాల అయ్యర్,
కార్యదర్శి.

నెం. 101.

కుష్ఠు, బొల్లి

పగుళ్ళు, చేమటపుళ్ళు, సెగ, గజాలు వ్రాణములు, కాలిపుండు చికిత్సకు నిర్మూలనకు ఉపకరము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి అండ్ కో. (రిజిస్టర్డు) గాంధీపురం, మార్కుగూడెం పోస్టు, గోదావరి జిల్లా.

డా॥ నారూగారికి ప్రశంసాలేఖ

వి. వి. పిళ్ళ,
గిడ్డంగిపేట, మదరాసు.

పదేండ్లనుండి నేను బలహీనతవల్ల బాధపడుచున్నాను. మద్రాసులోను యితర చోట్లను అనేకమంది డాక్టర్ల చికిత్సను పొందినాను. ప్రయోజనం లేకపోయింది. ఆశలన్నిటిని వదులుకున్నాను. ఆఖరు ప్రయత్నంగా డా॥ నారూను చూడమని నా స్నేహితులూ బంధువులు స్వానుభవంమీద సలహా యిచ్చినారు.

పునర్ యౌవనమును చేకూర్చుటలో స్పెషలిస్టు అయిన డాక్టరు నారూగారిని చూచినాను. ఇతరులలో గత అనుభవమును బట్టి మొదట నమ్మలేకపోయినాను. తీర్థముగా ఆలోచించినమీదట డా॥ నారూగారిని చూచినాను. ఇప్పుడు హాయిగా వున్నాను.

డాక్టరు నారూ గారికి చాల కృతజ్ఞుడనై వున్నాను. నా ప్రాణమును కాపాడిన డా॥ నారూగారి కృతజ్ఞతకు బదులుగా, నాలాగ బాధపడుచున్న ప్రతివారిని డా॥ నారూ గారితో సంప్రతించవలెనని గట్టిగా శిఫారసు చేయుచున్నాను. డాక్టర్ నారూ ఆస్పిటల్, 21 బ్రాడ్వే, మదరాసు. నారూ ఆస్పిటల్ 233, అవన్యూరోడ్ (సెంట్రల్ స్టేషన్ దగ్గర) బెంగుళూరుసిటీ. సంప్రదింపు వేళలు: ఉ॥ 8 నుండి 12 గంటల వరకు; సా॥ 4 మొదలు 8 గంటలవరకు. ఆదివారాలు శలవరోజులలోగూడ తెరవబడును. జవాబుకు కిళ్ల అంటించిన కవరు పంపుడు. చికిత్స రహస్యముగా వుంచబడును.

అనంతపురంజిల్లాలో ధాన్యంకరువు

"విపరీతమైన ధరలకు సైతం లభ్యంకావడంలేదు"

అనంతపురంజిల్లా రైతు సంఘాధ్యక్షుడు టి. నాగిరెడ్డిగారు తమ జిల్లా ఆహారధాన్య పరిస్థితి ఎంతో ఆందోళనకరంగా వున్నదని తెలియజేస్తూ ఈ విధంగా వ్రాస్తున్నారు:

అనంతపురం జిల్లాకు తిరిగి కరువు వచ్చినట్లే. సకాలంలో వర్షాలు లేనందువల్ల రూపాయికి రెండు శేర్ల మూడు అణాల పంటకంటె ఎక్కువ పండలేదు. అనేక ప్రాంతాలలో మేలుకన పంట విత్తనపు ఖర్చులకు సమ్మతపోయింది. పత్తిబాగుగా పండెను. భూములను కౌలుకు తీసుకున్న రైతులు తమకవున్న కొద్ది ఆస్తినీ అమ్ముకొనడం తప్ప గత్యంతరం లేదు. ఉరవకొండ, ఫిర్కాలలోని కొన్ని ప్రాంతాలలో విత్తనాల ఖర్చుకూడా గిట్టుబాటు కాలేదు.

తరిపంటసంగతి మరీ అన్యాయంగా వున్నది. తక్కు భూములలో చాలాభాగం చెరువుల కిందనే వున్నవి. వాన లేనందున వాటిలో పంట పాడైపోయింది. ఒక్క అనంతపురం చెరువుకింద తప్ప మిగతా చెరువులన్నిటి కిందా పైర్లు ఎదుగకముందే ఎండిపోయినవి. అనావృష్టివల్ల బావులలో కూడా నీరు తక్కువై పోయింది. అందువల్ల బావుల ఆసరా గల భూములలోకూడా పంట కొంత బాగుపోయింది. వీటికింద అర్ధపంట కంటె యెక్కువ పండలేదు.

ఏటి పోలుపు ప్రాంతాలలో కాల్వల సరిగా పారకపోవడంవల్లనూ, తెగుళ్లవల్లనూ వరి అర్ధపంట మాత్రమే పండింది. చెరువులకింద మాగాణి భూములను కట్టుకొన్న రైతులు యెకరానికి 25 లేక 30 రూపాయలదరకూ నష్టపడ్డారు.

గత 15 సం॥ లో యిట్టి కరువు ఎప్పుడూ రాలేదని ప్రజలు అంటున్నారు. ప్రారంభదశలోనే ఈకరువు తీవ్రత్వం ఎంతో తీవ్రంగా ఉన్నదీ ఈ కింది విషయాల వల్ల తెలుసుకోవచ్చు.

గ్రామాలలో ధాన్యం దొరకడంలేదు. గత 15 రోజులలోనే ధాన్యం ధరలు విపరీతంగా పెరిగిపోయినవి. ఇంకా పెరిగేటూ నున్నవి. రాగులధర మూట ఒకటికి (100 శేర్లు) రు 15 ల నుంచి 25 లేక రు 28 ల వరకు పెరిగింది. బియ్యం ధర మూట ఒకటికి రు 40 లు. ఇంతే విపరీతమైన ధరలు పెట్టినప్పటికి ధాన్యం దుర్లభమవుతున్నది. జొన్నల ధర మూట 1 కి రు 15 లనుంచి 28 లేక 26 రూపాయలవరకూ, కొర్రల మూట రు 15 ల నుంచి రు 25 ల వరకూ పెరిగిపోయినవి.

రేషనింగ్ లేని పట్టణాలలో పరిస్థితులు మరీ అధ్వాన్నంగా వున్నవి. ఊరకొండలో జొన్నలు రూపాయికి 3 శేర్లవంతున రాత్రిపూట రహస్యంగా అమ్ముతున్నారు. అవీ దొరక్కపోవుచుండవలసిన పరిస్థితి ఏర్పడింది. పరిధిగ్రామములన్ని బుక్కపట్టణం ప్రాంతాలలోకూడా బియ్యము రూపాయి 1 కి రెండున్నర శేర్లువంతునైనా దొరకడంలేదు. దొంగవ్యాపారం విపరీతంగా సాగుతున్నది. ధాన్యం ధరలు పెరిగిపోయినందున చేతిపారిశ్రామికులకు కష్టాలు మితిమీరిపోయినవి. వీరికి ఇప్పుడు సమ్మె అవుతున్న నూలు రెండు 15 రోజుల పనికి మాత్రమే సరిపోతుంది. మిగతా 15 రోజులూ పనిలేకుండా వుండవలసి వస్తున్నది.

పశువులకు మేతకొరకడంలేదు. కొన్ని ప్రాంతాలలో త్రాగడానికి మంచినీరు కూడా కొరకడం లేదు. పెనుకొండ, బుక్కపట్టణం గ్రామాలలో కూలీవాళ్ళు చేసుకొని బతికేవారు ఆ గ్రామాలను వదలి వెళ్లిపోతున్నారు.

ఈ పరిస్థితులలో ప్రభుత్వంవారు మరింత సూచనలను అమలు జరపవలసిందని కోరుతున్నాను: 1. జిల్లా అంతటినీ కరువుప్రాంతంగా ప్రకటించి భూమిశిస్తు రెమిషన్ ఇవ్వాలి. ఇదివరకు మాదిరిగా కోర్టు వేయడం ద్వారా ప్రజల ధనాన్ని వ్యయపరచక, రైతులు, కౌలుదారులు తవ్వించినట్లే, బావులు మరమ్మతు చేయించడానికి పూనుకోవాలి; తద్వారా కూలీలకు పనులు కల్పించాలి. 2. పారతక్కువ అప్పులు సమకూర్చేయడం. నిలిచివేసిన జొన్నలను ధాన్యరూపంగా ఇవ్వాలి. 3. ఎప్పటి పెన్షనర్ గ్రాంట్లను వెంటనే ప్రారంభించాలి. 4. కనీస పనిదినపు కూలి—1100 రూలు శేర్లు—పెంచవలసి వస్తే, దానికు 50,000 మంది చేనేత కార్మికులకు పనికొరకుండును. 5. అనంతపురాన్ని ధ్యేయమే ప్రాంతంనుంచి ధాన్యాన్ని తెలుపకుండా చేయాలి. పంచాయితీ బోర్డులవున్న పట్టణాలలో వెంటనే లెక్కలేకుండా కొనేవిధంగా అమలుజరపాలి (ప్రతిగ్రామానికి ఐదు మైళ్ళ కుమించిన దూరం లో కిరోసిన్ వుండకూడదు.

ఆంధ్రప్రజలు, నాయకులు, పత్రికలు సంఘాలు ఆందోళనజరిపి, ప్రభుత్వం ఈ సూచనలను అమలులో పెట్టేటట్లు చేసి, జిల్లాప్రజలను రక్షించవలసిందని కోరుచున్నాను.

నెల్లూరు జిల్లాలో ధాన్యం కొరత

జి. సి. కొండయ్యగారు (నెల్లూరుజిల్లా రైతుసంఘ సంయుక్త కార్యదర్శి) నెల్లూరునుంచి యిలా తెలుపుతున్నారు: గత సంవత్సరం తక్కువపంట పండింది. వున్న కొద్దిపాటి ధాన్యమూ రిక్విజిషన్ చేసి యితర ప్రాంతాలకు పంపబడింది. పిటి పల్లె అత్యధికంగా తాలూకాలలో ధాన్యం కొరత ఏర్పడింది. ప్రజలు నానాబాధలూ పడుతున్నారు. రైతుసంఘం తాత్కాలికంగా ఈ పరిస్థితులను తెలియజేసింది. కాని, ఆయన నాకేమీ తెలియదు పొమ్మన్నారు. ప్రభుత్వం కొంతకాలంనుండి రాగి ధాన్యాన్ని రిక్విజిషన్ చేసి ఆత్మకూరులో అట్టిపెట్టింది. ఆరాగులనయినా కంట్రోలు రేటుకు (20 టన్నులకుపైగా ఉండరుకు) ప్రజలకు అమ్మాలి. రిక్విజిషన్ ఎత్తివేయాలి. నిలవ ప్రాంతాలనుంచి ధాన్యం ఎగుమతిచేసే అన్ని సెంటర్లలోనూ డిపోలుపెట్టి అమ్మించాలి. ఆత్మకూరు కోఆపరేటివ్ స్టోర్సును ధాన్యం సప్లయిచేసి అమ్మించాలి.

జిల్లాకాంగ్రెసు సంఘ సమావేశం

తెనాలి, డిసెంబరు 6: మంత్రి పెంకటరామయ్యగారి అధ్యక్షతను నిన్న గుంటూరు జిల్లా కాంగ్రెసు సంఘ సాధారణ సమావేశం జరిగింది. జిల్లా కాంగ్రెసు సంఘానికి 40 మంది సభ్యులు కోఆప్టు చేసుకోబడ్డారు. జిల్లా సంఘం తరఫున 2 వైపులనూ, ఒక ప్రచారపు వాహనము కొనుటకు తీర్మానించారు. ఇండియన్ క్రైస్తవులలో జాతీయ మనస్కులలో ప్రచారానికి గాను ఆ సంఘాలకు చెందినవారిని ఇద్దరిని ప్రచారకులుగా నియమించటానికి తీర్మానించారు, మద్రాసు ప్రభుత్వంవారు ఓటర్ల పట్టికలనుంచి కొన్ని పేర్లను తొలగించినందుకూ, రెండు సంవత్సరాల శిక్ష అనుభవించినందుకుగా పెద్దాపురం రామచంద్రరావు (బంగోలు, పరిటాల) గారి పేరును తొలగించినందుకూ వారి చర్యను ఖండించారు.

అచంట గ్రామకాంగ్రెస్ కార్యవర్గం

అచంట, డిసెంబరు 4: డాక్టరు రెబ్బాప్రగడ రామప్రసాదరావుగారి అధ్యక్షతను గత 29 వ గ్రామ కాంగ్రెసుసంఘ సమావేశం జరిగింది. పెద్దింటి రామారావుగారు అధ్యక్షులుగా, పెద్దింటి పార్థసారథి ఉపాధ్యాయులుగారు కార్యదర్శిగా, పెద్దింటి సుబ్బారావుగారు కోశాధ్యక్షులుగా, పెద్దింటి లక్ష్మయ్య కొమరుగారి రామారాయుడుగారలు సభ్యులుగా కార్యవర్గం ఎన్నకోబడింది.

ఆంధ్రరాష్ట్ర ఆయుర్వేద కాంగ్రెస్ మహాసభ

తెజవాడలో పైన మహాభిధ్రీ వల్లూరి రామమూర్తి శాస్త్రిగారి అధ్యక్షతను డిసెంబరు 21, 22 లలో జరుగనుంది. అయ్యదేవర కాళేశ్వరరావుగారు మహాసభను ప్రారంభిస్తారు. ఆంటి లక్ష్మీపతిగారు ఆరోగ్య ప్రదర్శనాన్ని ప్రారంభిస్తారు. డాక్టర్ గోపరాజు పట్టాభి సీతారామయ్యగారు ప్రజారోగ్య పథకాలపై ఉపన్యాసం చేస్తారు. అని ఆహ్వాన సంఘాధ్యక్షులు అయ్యగారి వెంకటరత్నంగారు తెజవాడనుంచి తెలుపుతున్నారు.

ఆంధ్రపతాకోపసంఘ సమావేశం

గుంటూరు, డిసెంబరు 8: డాక్టర్ మాదేమంగి రామారావుగారి అధ్యక్షతను ఆంధ్రపతాకోపసంఘ సమావేశము ఇవాళ యిక్కడ జరిగింది. నమ్మకమైన బంధువులు, డాక్టర్ శ్రీనివాసరావు, మందపాటి ఉపేంద్రరావు, జి. వి. పూర్ణయ్యశాస్త్రి గారలు హాజరైనారు. ఈ ఉపసంఘం ప్రధానంగా గ్రామాలకు వచ్చిన సూచనలను అధ్యక్షులవారు పరిశీలించి, సంఘకార్యదర్శి ఈ విధముగ పథకం ఉండవలెనని నిర్ణయించి,

మలయాలో ఆ. హిం. ఫౌజు విచారణలు

యం. తిరుమలరావుగారి ప్రకటన

మద్రాసు, డిసెంబరు 10 మలయాలోని భారతీయులు కొందరు ఆ. హిం. ఫౌజులో చేరి పనిచేసిన కారణమున వారిపై చేసిన నేరములు జరోపించబడినవి. న్యాయ విచారణలు అనేకటి ప్రత్యేక మిలిటరీ అధికారులచే జరుపబడుచున్నవి.

ఆ. హిం. ఫౌజుకు సంబంధించిన మలయా భారతీయుల తరఫున పనిచేయుటకై ఏర్పడిన యింటియాలో ఏర్పాటుచేయబడిన కమిటీలో సభ్యులైనట్టివారు స్టేట్ కౌన్సిలు సభ్యులైనట్టియు గౌ॥ యం. తిరుమలరావుగారు పండితులూ ప్రభుత్వపు పలరాజ్యాల వ్యవహార శాఖా సభ్యులైన గౌ॥ డా॥ యస్. బి. శాస్త్రిగారితో ఢిల్లీలో కట్టాడి మద్రాసుకు తిరిగివచ్చారు. తిరుమలరావుగారు యీ క్రింది వివరములను ప్రకటించారు:

మలయాలోని భారతీయ పౌరుల స్థితి చాలా ఆధ్వాన్నముగానున్నది. ఆ. హిం. ఫౌజులో చేరిన పౌరులు కొందరిపై నేరారోపణలు చేయబడినవి. సుమారు 100 మందిపై నేరారోపణ చేయబడెనని తెలియుచున్నది. అనేకటి భారతీయులలో ప్రముఖ న్యాయకులైన రాఘవన్ గారు, గోపాలగారు మున్నగువారిపై నేరారోపణలు చేయబడెను. వీరందరి తరఫున వాదించుటకు మద్రాసు నుంచి సమర్థులైన పెద్ద లాయర్లు కొందరు మలయాకు పోవాలి ప్రజలు యీ విషయమై పట్టుదల చూపించాలి.

ఢిల్లీలో ఏర్పడిన ఆజాద్‌హింఫౌజు ముద్దాయిల సహాయ సంఘమువారు తమకమిటి తరఫున ఇద్దరిని మలయాకు పంపవలసిందిగా నాకు మలయాకు పోవుటకు అనుమతించి వలసినదని ఇండియా గవర్నమెంటువారిని కోరినని తెలియుచున్నది.

మలయాలోని యీ న్యాయపోరవిషయములపై బ్రిటిష్ పలరాజ్యాల వ్యవహార శాఖాధికారులు లండనులో తెలిసికొనుచునే యున్నారు. కనుక ఆ పలరాజ్యవ్యవహార శాఖాధికారులతో ఇండియా గవర్నమెంటువారు సంప్రతించి మలయాలోని భారతీయ పౌరుల విషయమై చేయవలసిన న్యాయవిచారణ సౌకర్యములన్నిటిని కల్పించి చేయించాలి. ఇండియా గవర్నమెంటువారు ప్రత్యేకించేటట్లు భారతీయులు కోరుతున్నారు. ప్రస్తుతం ఇండియా ప్రభుత్వపు కామనవెల్తు వ్యవహార శాఖవారు (బ్రిటిషు పలరాజ్యవ్యవహార సంబంధ శాఖవారు) మలయాలోని ఆజాద్‌హింఫౌజు ముద్దాయిలపూర్వ ఏమిన్నీ ప్రత్యేకించి తెలుపలేదు.

నేరం క్రోడీకరణ సభ్యులనుబట్టి మలయాలోని అనేకటి భారతీయులకు సంబంధించిన యీ వ్యవహారాలు ఎట్లా ఉన్నవో తెలిసికొనుటకు బాధపడుచున్నాను. అనేకటి బాధితులకు నాకు అనుమతి నివ్వవలసినదని డా॥ ఖరేగారిని కోరినాను. కాని నాకంటె వారికూడా అధికటికి పంపిస్తే ప్రయోజనం సంభవించు నన్నట్లుగా గవర్నమెంటువారు భావిస్తున్నారు.

మలయాలోని హోటలు యజమానులకు భారతీయులను కూలివాళ్లు నౌకరులు. మలయాలోని భారతీయుల పొలాలు తోటలు మూసివేసి శ్రద్ధచేయబడని తోటలు, మలయాకు భారతీయులను పంపకూడదని నిషేధిస్తూ, రాబోవు ఢిల్లీ అసెంబ్లీ సభలో తీర్మానము చేయవలసి ఉంటుంది.

ఆలస్యంగా నిద్రలేపి, ప్రమాదిస్తూనికి ప్రకటించి నేడే మేల్కొనుటకు ఉపక్రమించి ఎదురు చూచినట్లే కార్యవర్తిని కోరాను. ఆంధ్రపతాకంలో నీలం, ఎరుపు, తెలుపురంగులుండాలి, బరువు ఔన్సు, నవచక్రపద్మం, రెండు వైపులు ఉండాలి అని నిర్ణయము చేశాను.

"SCABIOL"

స్కేబియాల్

తీట, తప్పుగుర్తలు, మొటిమ, మన్నగు పట్టల చర్మవ్యాధుల నివారణకు అపమానమయినది. అంతట దొరకును. ఏజంట్లు కావలెను.

తయారుచేయువారు:
THE MADURA COTTAGE INDUSTRIES,
Manufacturers & Representatives
17, Perumal Tank St., MADURA.

విజయనిధూరము

ప్లేగు, మలేరియా, కుసుమ వ్యాధులను హరించును.
మోతాదు రు. 4-0-0
శ్రీకృష్ణ అయుర్వేద ఫార్మసీ
మాడ్రాస్-ఏలూరు.

INDIA'S TWO "MUST" MAGAZINES

"INDIAN MARKET" and "ONE NATION", edited by H. G. Mudgal, M. A. (Columbia), are indispensable to the nation's industrialists, business men, statesmen, political leaders, educators and in fact to all those who are working for India to become a free, great world power.

INDIAN MARKET
INDUSTRIAL & COMMERCIAL NEWSMAGAZINE
EVERY SATURDAY * RESUMING JANUARY 5.

To protect, consolidate, expand and modernize our industries, trade and commerce and help India to become an Industrial Leader and World Trader. Full coverage of industrial, commercial and marketing news, statistics and interpretative features.
ANNUAL SUBSCRIPTION inclusive of monthly Supplements and Quarterly Review: in India Rs. 60. Foreign Rs. 90, payable in advance.
Contract Advertising Rates: Rs. 240 a page and *pro rata*.

ONE NATION
ILLUSTRATED POLITICAL NEWSMAGAZINE
EVERY SUNDAY * Out JANUARY 6.

To take possession of our freedom, to advocate uncompromisingly the promotion and defence of India ONE and INDIVISIBLE in order to make India a WORLD POWER, to cover and interpret news and events in India and Asia and create Continental Solidarity.
ANNUAL SUBSCRIPTION inclusive of monthly Symposium. In India Rs. 30, Foreign Rs. 45, payable in advance.
Contract Advertising Rates: Rs. 300 a page and *pro rata*.
Size of Printed Page of both Weeklies: 10" x 7" divided into 3 columns of 10" x 13 ems.

Advertising space is limited due to paper restrictions and for the same reason copies are rationed to News Agents. Please reserve your copy in advance with your local agent or subscribe direct.
NEWS AGENTS WANTED EVERYWHERE.

H. G. MUDGAL PUBLICATIONS,
Jan Mansion, Sir P. M. Road, Fort, BOMBAY.
IT'S AN INVESTMENT TO READ & ADVERTISE REGULARLY IN "INDIAN MARKET" & "ONE NATION."

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

బుకింగ్ స్టేషనునుండి గమ్యస్థానపు స్టేషనుకు 25 మైళ్లుగాని అంతకుతక్కువగాని దూరమున్న యెడల, ఈ రైల్వేమీద స్టేషనులమధ్య ప్రస్తుతము గుడ్సు కన్‌సైన్‌మెంట్లు బుకింగు చేయుటకు వీలులేదు.

ఈ నిర్బంధము 1945 డిసెంబరు 15 తేదీనుండి రద్దుచేయబడును. సదరు తేదీనుండి, అమలులోనున్న యితర నిర్బంధములకు లోబడి, బుకింగుస్టేషనునుండి గమ్యస్థానపు స్టేషనుకు యెంత దూరమున్నప్పటికిని, గుడ్సు బుకింగుకు కన్‌సైన్‌మెంట్లు అంగీకరింపబడును.

ప్రకటన

ఇంగువులలోను సంతోషపూర్వకముగా తెలియజేయునది దేమనగా, చెలాంకర సైబాకో కైన్ హల్లర్ స్కీములు ఆంధ్రరాష్ట్రములో వెంటనే తెలియచేయుటకు మార్గదర్శకులు వున్నవి.

R 22.- పెంపరులోను, చూపులోను, మన్నికలోను శ్రేష్ఠమైనవి.

దిగువ వాటికి గూడ వివరములు తెలిసికొనుడు.

'మిల్కెన్' టాయిలెట్ వస్తువులు
ఏ విదేశరకమునకు గూడ నాణ్యములోను,
ఫినిష్‌లోను సాటి రాగలవి.

'జ్యోతి' సేఫ్టి పిన్నులు, ఇ. పి. ఎస్.ఎస్. కత్తులు
వగైరా సామానులు
గ్యారంటీ యివ్వబడును.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:—
ఇండస్ట్రియల్ అండ్ ట్రేడ్స్ కార్పొరేషన్,
109, మింటు వీధి, జి. టి. మదరాసు

WOODKOTE



కొయ్య పనికిరాకుండ రేయాడగా కలిగిన కిటికీలు, తలుపులు ఎండవానలనుంచి ఎట్టి కొయ్య వస్తువులు గాని చెడిపోకుండ ఇది ఉత్తమముగా రక్షించును.

Shalimat
PAINT, COLOUR & VARNISH CO., LTD.
POST BOX 130, MADRAS

ఆదివారమే ఆనందమే

HAMAM

A TATA PRODUCT

మీ ఇంట్లో అందరూ ఆనందం పొందాలంటే మీరు అయినకాడల్లా మీరు, మీరు, మీరు చాలా యిష్టపడుతుంది.

ప్రతిరోజు వాడుకుంటే.

మీ ఇంట్లో అందరికీ ఆనందం.

మామూలు అంగరాగానికి పెద్ద సబ్బు
ఇది తాజా అయిల్ మిక్స్ కంపెనీ లిమిటెడ్.

జనకోటియొక్క నోటి ఆరోగ్యం

నాణ్యత లేని కుంచెలను కావలిసిన ప్రోత్సాహమైన జాగ్రత్త అర్యన్ బ్రష్ అభివృద్ధిపరచినది. ఇది నిజమైన స్వదేశీ బ్రష్ కావటమే కాక అద్భుతమైనది.

ఈ బ్రష్ స్టైలైజ్ చేసిన సహజమైన కుచ్చులు. పళ్ళెంబు చేయబడిన "ఆర్యన్ గ్రిప్" వల్లనే పిడులు పొదగబడి నందుచేత దీనిని. ఈ రెండింటివలన కృత్రిమ కుచ్చులుగల నాణ్యమైన బ్రష్‌లన్ని దాలాల్లకు దొరకు డి. రంగాచారి గారిచేత స్థాపించిన దంతవైద్యుల దాన్ని డి. రంగాచారి గారిచేత తయారుచేసిన శాస్త్రీయమైన ప్రత్యేక దూదుగల ఇది నోటి యందు అన్ని భాగములను పరిశుభ్రపరచటానికి అనువైనది.

ఆర్యన్ టూత్ బ్రష్

సోల్ ఏజంట్లు: కేలాపి స్టోర్సు బొంబాయి 2

ఆర్యన్ బ్రష్ కంపెనీ. దాదరు. బొంబాయి

ద్రాక్షపండ్లలోని మహత్తర గుణమేకాక చేదు

మరియు లోహ లవణములు చేరియున్నవి

ద్రాక్షాఫలాలలోని శక్తికరమైన గుణాంశాన్ని నియోగ్రాప్సాలో పెంపొందింపబడ్డాయి. ఇదే కాకుండా నియోగ్రాప్సాలో రక్తవృద్ధికొరకు ఐరన్, తీర్ణశక్తికై బిట్టర్సు చేర్చబడినాయి.

"నియోగ్రాప్సా"లో హానికరమూ, అలవాటయే గుణమూ గల పదార్థాలు కాని, ఆర్సెనిక్ కాని ఏమాత్రమూ లేవు.

నియో గ్రాపా

NEO GRAPINE THE INDIAN GRAPE TONIC BOSE LABORATORIES, CALCUTTA

ప్రతిసీసా 22 ఔన్సుల సీసాలో దొరుకుతుంది వెల రూ. 5-8-0

బోస్ లేబరేటరీస్ మందులలో నొకటి

ఏజంట్స్ ఆఫీసు: 64. పరూరియా హాట్ స్ట్రీట్. కలకత్తా.

మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్ డిస్ట్రిబ్యూటర్లు:—దాదా అండ్ కో., 86. నైనియప్పనాయక్ వీధి. పాండ్యాబజార్. మద్రాసు

తక్కువ ధరలు గొప్ప విలువ

స్టేన్సు

వేయించిన కాఫీగింజలు కాఫీ పొడిని స్వంతముగా దినుసు కొనువారికి. ఏకైక ఇండియా బ్రెడ్ వేయించి సిద్ధపరిచినది. భారీ మొత్తములు యేజంట్లకు సరఫరా చేయబడును.

స్టేన్సు రెడ్ లేబుల్ స్పెక్ ఉత్తమరకము కాఫీ. దానికి న్యాయముగా మీరు చెల్లించవలసిన దానికంటె తక్కువ డబ్బు చెల్లించవచ్చును.

స్టేన్సు రెడ్ లేబిల్ శుభ్రమైన కాఫీ మంచి రుచి వాసన కలిగియుండును. జాగ్రత్తగా యేరిపరిగింజలను నిపుణులైనవారిచే వేయించబడి పొడిచేయబడును. పను వెంటనే వాటిని గాలిచొరకుండా ప్యాకింగు చేయుటవల్ల అవి మీ టేబిలుకు తాజాగా సిద్ధమగును.

స్టేన్సు రెడ్ లేబిల్ శుభ్రమైన కాఫీ

3, 7, 14, 20 పౌండ్ల డబ్బాలలో దొరకును.

సోల్ ఇండియా. కోయంబత్తూరువంటి టి. స్టేన్సు అండ్ కో లిమిటెడ్‌వారి ప్రాపర్టీలు.

మదుర యేజంట్లు: స్టేన్సు కాఫీ అండ్ జనరల్ ఏజన్సీ 77. ఇస్సుల్ నన్నిదిపేట్. మదురై.

కోవిలపట్టి యేజంటు: ఎస్. పి. కోటా. మల్లప్పరాజు, మీనాక్షిసుందరమ్ పిరమిడ్ బిల్డింగ్, కోవిలపట్టి.

కాకినాడ యేజంటు: శ్రీ రామం పానుమంతరావు, మర్చంటు అండ్ యేజంటు, కాకినాడ.

డీలర్లకు నిరంతరాయంగా సప్లయిచేయుటకు చాలనిర్బంధములు అడ్డు తగులుచున్నవి. అయితే యిచట కొందరిని చూపినయేజంట్లకు తాత్కాలికముగా సప్లయిచేయుటకు సర్వప్రయత్నములు చేయబడుచున్నవి.

ఉత్తమ శైవమత గ్రంథము

పండితారాధ్యచరిత్ర

పాల్కురికి సోమనాథకవి రచించిన ఉత్తమ ద్విపద కావ్యము. డా॥ చిలుకూరి నారాయణరావుగారిచే సంస్కరింపబడినది. దీక్షా, పురాతన, వాద, మహిమ, సర్వశివములను అయిదు ప్రకరణములును ఒకే సంపుటమున గలవు. ఇంతనిర్దుష్టముగ ఈ గ్రంథము నిదివరకెవ్వరును ప్రచురించియుండలేదు. నారాయణరావుగారు రచించిన అమూల్యమైన పీఠికకూడ కలదు.

ఆంధ్రగ్రంథమాల, పో. బా. 212, మద్రాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.

విజయులకు సన్మానం

కాంగ్రెసు ఎం. ఎల్. ఎ లు కృతజ్ఞత తెల్పుట

మదరాసు, డిశెంబరు 10: మదరాసు పెద్దలు పలువురు ఒక సన్మాన సంఘంగా ఏర్పడి కేంద్ర శాసనసభ్యులుగ ఎన్నుకొనబడిన కాంగ్రెసు ఎం. ఎల్. ఎ లకు సన్మానపు విందు "వుడ్‌లండ్స్"లో నిన్న గావించిరి. సుమారు 500 పైగా అతిథులను ఆహ్వానించిరి. గుంటూరు నరసింహారావుగారు అతిథులందరికి స్వాగతమొసంగిరి.

ఎన్నుకొనబడిన కేంద్ర శాసనసభ్యులు టి. ఎ. రామలింగంచెట్టిగారు, అమ్ముస్వామినాథను, ఎన్. జి. రంగ, అనంతశయనం అయ్యంగారు, వడ్లపట్ల గంగరాజు, ఆర్. వెంకటసుబ్బారెడ్డి, వి. సి. వెల్లింగిరిగౌండరు, టి. వి. శేషాచారిగార్లు హాజరైరి

టి. ప్రకాశంగారు స్వాగత మొసంగుచు, క్రొత్త శాసనసభ్యులు జనవరిలో వైస్రాయిగారు అధ్యక్షత వహించినా, మరో మూడు నెలలలో వారి కార్యనిర్వహణలోని నామినేటెడు సభ్యులను తొలగించాలనియు, కలత్తాలో సేఠు నాయకులకు గవర్నరుకి జరిగినచున్న మంతి నాటకు తాత్కాలికమనియు వ్యవసాయ, కాన్‌స్టిట్యుయంటు అసెంబ్లీ యేర్పడి, భారత రాజ్యాంగ చట్టం మనమే తయారుచేసి, బ్రిటిషువారు తూచా తప్పకుండ దాన్ని అంగీకరింపకోవలసిన పనే స్వరాజ్యం స్థాపింప బడునని యు, వారంగీకరించకున్నచో తిరిగి స్వాతంత్ర్య సమర మారంభ మగునని యు చెప్పిరి. పాకిస్థాను గూర్చి లీగు నాయకులు కలలు గంటున్నారుగాని, అది ఇండియాలో ఎన్నడు సాధ్యంకాదనిరి. కాంగ్రెసుపై దేశీయులంతా బలపరుస్తున్నారని ఎన్నికల ఫలితంవల్ల రుజువయిందనిరి. రాష్ట్రీయ శాసనసభల ఎన్నికల ప్రచారం నేడిచోటలో ప్రారంభిస్తున్నామని చెప్పిరి.

కామరాజ నాడరుగారు, శాసనసభ్యులను అభినందించుచు, ఓటరులకు యిరుముంగు ఆశ్రేష ప్రచారం మక్కరలేదనియు, ఎన్నికల ఖర్చు తగ్గించి పేద అభ్యర్థులకు అవకాశ మివ్వాలనిరి.

తరువాత శాసనసభ్యులంతా ఒకొక్కరు సన్మానమునకు తమ కృతజ్ఞత చెల్పుచు కష్టంగా ఉపన్యసించిరి. అనంతశయనం అయ్యంగారు, కాంగ్రెసు కట్టుబడికి లొంగి తామంతా పనిచేయుదుమనియు, ఎంత పెద్దవాడయినా కాంగ్రెసులోనుండి విడిపోతే సైఫరవతాడని రుజువయినదని చెప్పిరి. వీరు అరవంలో తెలుగులో కొంచెము ఇంగ్లీషులో వినోదముగ ప్రసంగించిరి.

టి. ఎ. రామలింగంచెట్టిగారు, కేంద్ర శాసనసభకు ఎన్నుకొనబడినవారే మంత్రులు కాగలరని ప్రకాశంగారు తెలిపిన అభిప్రాయంతో తాను ఏకీభవింపజాలననియు కాంగ్రెసు పెద్దలు కేంద్రమంత్రివర్గ స్వీకరించాలనియు కోరిరి

ఎన్. జి. రంగాగారు యిని జేహింద్ రోజులనియు, సైన్యం భారతీయపరం చేయాలనీ, సిగ్గుకు చేటు "వాకాయి"లు కాక లక్ష్మి స్థాపించిన జాంసి రెజిమెంటులవంటి పుండాలని ప్రజలంతా కోరుచున్నారనియు, కాంగ్రెసు ఏజెంటులుగా తాము శాసనసభలో నుంటామేగాని, చెలుపల చేయవలసినపని చాల కలదనియు చెప్పిరి.

అమ్ముస్వామినాథను శాసనసభా ప్రవేశమే కాంగ్రెసు ఆదర్శం కాదనియు, క్విటుఇండియా సంపూర్ణ స్వాతంత్ర్యమే కాంగ్రెసు ఆదర్శమనిరి

కాంగ్రెసు మంత్రివర్గా లేర్పరిచినా తామునీవిధంగా తోడ్పడాలో ఆవిధంగా తోడ్పడెదమని శటగోపాలాచారిగారనిరి.

వి. గంగరాజుగారు, తమకుచేసిన యీ గౌరవముంతా కాంగ్రెసుకేననిరి. శాసనసభలో కాంగ్రెసువారు ప్రభుత్వం స్వీకరించి హటంచేసి కూల్చాని బ్రిటిషు ప్రభుత్వాన్ని తరిమేయాలనిరి. దీపావళి వాడు నరకాసుర వధోత్సవం చేసినట్లే ప్రతి ఎన్నికఫలితం యీరీతిగా జ్ఞాపకం పుంచుకోవాలనిరి.

రాష్ట్రశాసనసభల ఎన్నికలలో విజయం సులభమేకాని, అభ్యర్థులు నెందుట పార్లమెంటరీ బోర్డువారికి కష్టంగానుందునని వెంకట సుబ్బారెడ్డిగా రనిరి.

ఎస్. జి. ఆదిత్యనుగారు, తాను రాష్ట్రీకోసంకి వస్తున్నానని యు, కొన్ని పత్రికలు కాంగ్రెసు అభ్యర్థులను ఎంచుట బాగులేదని విమర్శించినందున, తా మెటువంటివారో తెలుపుటకు వస్తిమనియు, యిపుడెంచిన అభ్యర్థులెందరు కాంగ్రెసు కట్టుబడికి లోబడి నడిచేరు కారనియు సుడివిరి.

రుక్మిణి లక్ష్మీపతి గారు వందనము లర్పించిరి. తరువాత భోజనం, మంగళం కన్యల భరతనాట్యం జరిగింది.

కార్పొరేషను మేయరు చర్చ

ఆ. హిం. ఫౌజు సానుభూతి తీర్మానాలు నిరాకరించుట

మదరాసు, డిశెంబరు 11: మదరాసు కార్పొరేషను ప్రత్యేక సభలు మూడు నిన్న సమావేశమయినవి. సభ్యులు కోరినందున జరిగిన యీ సభలలో మొదటి రౌండుతానాయకుడు విజయనగరం ఫౌజు చెంతవద్ద, మరుసుకొండి కట్టుట మానవలెన ఎన్. రాజగోపాలను గారు ప్రతిపాదించిన తీర్మానం. గంటన్నర చర్చింపబడినాక నిరాకరించబడినది. రెండవది ఆ. హిం ఫౌజు సైనికులను రాజకీయ ఖైదీలుగా గమనించి విడుదలచేయాలని ప్రభుత్వం వారిని కోరుచున్నది. మూడోది మధుర, కలకత్తా, బొంబాయిలలో పోలీసుకాల్పులను నిరసించుచున్నది. ఈ రెండు ప్రతిపాదింపకముందే, మేయరు రా. బ., ఎస్. శివరాజుగారు కార్పొరేషను వ్యవహారాలకు సంబంధించినవికావు. కనుక ప్రతిపాదింప వీలులేదని త్రోసివేసిరి. దానిపై సభ్యులు కొంత చర్చసాగించిరి.

మేయరు తీర్మానం చదవకుండనే నిరాకరింపరాదని ఒకరు సూచింపగా మేయరు వాటిని చదివి నిరాకరిస్తున్నానని. అట్లయిన సభ్యులు సమావేశపరచాలి ముందే నిరాకరింపరాదా యని వేరొకరనిరి. పలువురు సభ్యులు మేయరు చర్యనాక్షేపించిరి. కె. వెంకటస్వామి నాయుడుగారు, కాంగ్రెసు పార్టీ నాయకులు. యిట్టి తీర్మానములు యిచ్చినపుడు యీ సభలో చర్చించే వాటికుగలదనియు, మేయరు ఒక్కపార్టీకి చెందిన నాయకుడు సభకు మాత్రం అధ్యక్షుడుకాక నగరవాసులందరి తరపున బాధ్యతవహించిన ప్రథమ పౌరుడనియు, అందుచే బాగా ఆలోచించి నిర్ణయ మొసంగవలెనని సూచించిరి.

హమీదుఖానుగారు నిర్ణయమిచ్చినపరకే యిచ్చిరనియు, నిర్ణయమునాక చర్చింపందనియు చెప్పిరి. సభ్యులేమి చెపుతున్నారో వింటున్నామనుగాని నిర్ణయం మార్చుకోనని మేయరనెను.

మధుర కాల్పులను గూర్చిన తీర్మానాన్ని గూడ వీరిట్లే నిరాకరించినారు, పలువురు సభ్యులు కినిరి. వారు మాట్లాడుచుండగనే మేయరు జారిపోయెను.

రౌండుతానా దొడ్డి

మొట్టమొదట ఎన్. రాజగోపాలనుగారు రౌండుతానాదగ్గర మరుసుకొండి కట్టుట నిలిపివేయ వలెనని తీర్మానం ప్రతిపాదించిరి. వరదలు వచ్చిన నగరమధ్యమున మురికి నిలచి నానా ఘోరాలుంగా నుండుననియు, దానికి పోయేత్రోవ మూసు నైపులు మోటారులు పోవుచుండును. ప్రాణహాని కలుగును కనుక యీపని సాగనివ్వరాదని, రాజగోపాలనుగా రనిరి. ఎ. ఆర్. వి. ఆచారిగారు బలపరచిరి.

కమిషనరు సినాయుగారు బదులు చెప్పుచు మరుసుకొండి ధూమిలో కట్టి పైకి 2 అడుగులు మాత్రమే గోడలుకట్టి, దానిపై నీటి ఫౌంటెలు నిర్మించెదరనియు ఎట్టి మురికి యుండదనియు అందం చెడదనియు యిపుడు నిలిపివేసినచో కంట్రాక్టరుకి నష్ట పరిహారం యిచ్చుకోవాలనియు చెప్పిరి. కొంతకాలం వాదినాక ఆసహ్యంగా వుంటే, దాన్ని స్నానాల గదులుగ మార్చుదామనిరి.

ప్రజాభిప్రాయం యిందుకు విరుద్ధంగా నుందని కె. వెంకటస్వామి నాయుడుగారు మరి పలువురు సభ్యులనిరి.

టి. చంగల్వరాయనుగారు కట్టకంబ్రవ సర మనిరి.

12-20 వోట్లకో తీర్మానం నిరాకరించబడినది.

కాంగ్రెసు మునిసిపలు పార్టీవారుసేడు సాయంత్రం సభచేసి, మేయరు చర్యను గూర్చి తమ కర్తవ్యం గూర్చి నిర్ణయించుకొందురు.

కీ॥ శే॥ బడేటి వెంకటస్వామిగారు

కేలంగి, డిసెంబరు 9: బడేటి వెంకటస్వామిగారు రెండురోజుల కిందట మరణించారు. కడుపులో పుట్టిన వ్రణానికిగాను 10 రోజుల కిందట కాకినాడ ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించుకొన్నారు. వెంకటస్వామిగారు సుప్రసిద్ధ దేశభక్తులు, తణుకు తాలూకా కాంగ్రెసు సంఘానికి అధ్యక్షులుగానూ, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ సభ్యులుగానూ చాలాకాలం పనిచేశారు.

సానుభూతి

తణుకు తాలూకా కాంగ్రెసు సంఘం అధ్యక్షులు నడింపల్లి తిరుపతి రాజుగారు ఇలా తెలుపుతున్నారు: వెంకటస్వామిగారి దేశభక్తి, ప్రజాసేవ అంకితమైనవి. వీరు బహు శాంత స్వభావులు. చిన్నతనంలోనే యిలాటి వ్యాధికి బలి అయిపోయారు. వారి బంధువులకు మా సానుభూతి. వెంకటస్వామిగారి ఆశయాలను ప్రజలనీకం చరించి, వారి ఆత్మకు శాంతి చేకూర్చెదరుగాక.

'పాకిస్థాన్ సర్వవినాశనకరం'

వడ్లమూడిలో రంగా ఉద్బోధ

వడ్లమూడి, డిసెంబరు 8: వడ్లమూడికి ఆచార్య రంగాగారు తమ తెనాలి తాలూకా పర్యటనలో నిన్న వచ్చారు. గ్రామస్థులు వారిని ఊరేగించారు. కన్నెగంటి సూర్యనారాయణమూర్తిగారి అధ్యక్షతను సభ జరిగింది. అధ్యక్షులు తమ ప్రారంభోపన్యాసములో రంగాగారిని పొగిడి చెప్పారు. నన్నపనేని వెంకటరావు, జనాబ్ మహమ్మద్ ఇస్మాయిల్ సాహెబ్, చింతమనేని భావయ్యనాయుడు గారలు కాంగ్రెసుకే ఓటివ్వాలని చెప్పారు. రంగాగారు మాట్లాడుతూ, "రైతుకూలీ ప్రజారాజ్యమే కాంగ్రెసు ఆశయం, ఆ రాజ్యంలో కుల మత విభేదాలకు తావుండదు" అని చెప్పారు. పాకిస్థాన్, లీగు రాజకీయాలను గూర్చి మాట్లాడుతూ, నూటికి 7 గురుగా ఉన్న మనప్రాంతపు మహమ్మదీయులు పాకిస్థానును గురించి పోరాడటంలో అర్థంలేదు. హిందువులకు మహమ్మదీయులకు వినాశనకరమైన ఈ పాకిస్థాన్ అసాధ్యం అని చెప్పారు. వివిధ పార్టీల విధానాన్ని సరిగా అర్థంచేసుకుని రైతుకూలీ ప్రజారాజ్యంకోసం పోరాడే కాంగ్రెసుకు అందరూ వోట్లివ్వాలి అని హెచ్చరించారు. ఆ. హిం. ఫౌజ్ రక్షణ నిధికిగాను రు 116 లు, తు పాను బాధితుల నిధికిగాను రు 50 లు, రైతు కాంగ్రెసుకుగాను రు 50 లు మొత్తం రు 216 లు రంగాగారికి పౌరులు ఇచ్చారు.

కమ్యూనిస్టుల రాజీనామా

ప్రగడవరం వాస్తవ్యులు కపిలవాయి గంగరాజు) ఎగ్రోజు శేషాచారిగార్లు కమ్యూనిస్టుపార్టీకి రాజీనామానిచ్చి, కాంగ్రెసులో పావలా సభ్యులుగా చేరారు.

"ఆంధ్ర శిల్పి"

రాజమండ్రి, డిసెంబరు 7: ఆంధ్ర శిల్పి, కాళ్యాలయ ప్రారంభోత్సవం నిన్న జరిగింది, 'ఆంధ్రశిల్పి' అనే తెలుగుమాస పత్రికను తీసుకు రావటానికి ఏర్పాట్లు జరిగినవి వి. ఆర్. చిత్ర, పిలకా గణపతి శాస్త్రిగార్లు దీనికి సంపాదకులు. దీని మంత్రి సాంబశివరావుగారు ఈ సందర్భంలో అల్పాహారవిందు చేశారు.

మదరాసు ధరలు

మదరాసు, డిశంబరు 11:

వేరుసెనగ; (531 పౌండ్ల కాప్తా గిడ్డంగుదు) క్రొత్తరకం మెషీనవస్త్ర దిలో ఆమ్మవెం 78-0-0 79-0-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌండ్ల గంది) 1-కి చెక్కురకం స్టాండర్డు ఎక్సుపెల్లర్ (సేల్సుటాక్సుతో సహా) రు. 185 0-0 పెంకాయ నూనె 38 పౌండ్లగండబ్బా 1-కి కొబ్బరికాయలు (సిలోనుకం)

అముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లర్ ఇంగ్లీషు కాండి 500 పౌండ్లగంది 195-0-0 రత్నగిరి కాస్టరు 50-14-10. 52-9 4

బంగారు: పెండి, నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరస 1-కి (విల్లరరర) 56-8 0 పెట్టి బంగారు తులం 80-14-0. వీరవెండి తులం (00 4 (రెడి) 135 8 తులం వెండి 1-కి 1 6 0

మద్రాసులోహపుమార్కెటు

ఇనుము కమ్మీలందు 1" పౌండు 1 కి 0-6-6 1½" నుండి 1¾" 0-5-9 2" నుండి 2½" 0-5-6 3" 0-5-3 4" నుండి 6" 0-5 0 ఇనుముకొయ్య మరలందు షిరింగు 1 కి 0-14-0 నుండి 1 రూ. కుళాయిలు .యిత్తడిమూతలు ½" రూ 2-0-0. ¾" రూ 2-8-0 నుండి రూ 3. యం. యస్. ఉడ్బువరకు పట్టెలు హుండ్రెడ్‌వెయిట్ 1 కి రూ 15-8-0 యం. యస్. ఆక్సిల్ పట్టెలు హుండ్రెడ్‌వెయిట్ 1 కి రూ 15-8-0 యం. యస్. కొండు లేకుండు హుండ్రెడ్‌వెయిట్ 1 కి రూ 15-8-0 నుండి 19-4-0 గాల్వనైజ్డు లేకుండు హుండ్రెడ్‌వెయిట్ 1 కి రూ 21-4-0 నుండి రూ 23-4-0 మలాముతీగెలు 8 కి హుండ్రెడ్‌వెయిట్ 1 కి రూ 31-4-0 14 కి. రూ 35-0 0 16 కి రూ 37-8-0 20 కి. రూ 42-8-0. యం. యస్. గడియ మరలుపొను 1-కి ¾" రూ 1 8-0 5 16 రూ 1 4-0 ¾" రూ 1-0-0 ½" 0-10 0 ¾" 0-9 0 ¾" నుండి 1" 0-8-0 ఇత్తడి గుండ్రని కడ్డీలు పౌను 1 కి 2 నుండి 2-4-0 రాగి గుండ్రనికడ్డీలు పౌను 1-కి రూ 2 నుండి 2-4-0.

మహత్తర సాంఘిక నాటకరాజము

పురుషునకు అనేక పర్యాయములు ప్రదర్శించిన ప్రొఫెసర్ కోడూరుపాటివారి

సాని-సంసారి

భీమవరం వెల్‌కం హాలులో

రెండవసారి 12-12-45 బుధవారం రాత్రి గం. 10 లకు

కోడూరుపాటి రామారావు, బండారు వెంకటేశ్వరరావు, శ్రీమతి ప్రభ, చి॥ ఉమ (గైరా), యువ్వనం సుబ్బారావు.

మ్యూజిక్:—వై. హనుమంతరావుగారు.

మద్రాస్ అండ్ సదరన్ మరాటా రైల్వే.

నోటీసు

1946 లో బెజవాడయందు కృష్ణాబ్రిడ్జివద్ద టోల్సు వసూలు చేసికొనుటకు టెండర్లు

1946లో బెజవాడయందు కృష్ణాబ్రిడ్జివద్ద, పైభాగమున కాలినడకప్రయాణీకులకు టోల్సు వసూలుచేసికొనే హక్కులకు, 1945 డిశంబరు 21 వ తేదీ శుక్రవారము పగలు 12 గంటల వరకు, మద్రాసు, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే జనరల్ ఆఫీసులలో, చీఫ్ ఆపరేటింగు సూపరింటెండెంటు ఆఫీసునందు, టెండర్లు తీసికొనబడును.

కంట్రాక్టుపరతులు కలిగియున్న నోటీసు, టెండరుఫారములు, చీఫ్ ఆపరేటింగు సూపరింటెండెంటు ఆఫీసులోను, డిస్ట్రిక్టు ట్రాన్సుపోర్టేషన్ సూపరింటెండెంటు, ట్రాఫిక్, మరియు జాయింటు స్టేషన్‌మాస్టర్, బెజవాడ, వారి ఆఫీసులలోను దొరకును

Madras, 6th Dec. 1945

E. L. ROBERTS, Chief Operating Superintendent.

ఒకదినమునకు రూ 34,00,000 ఋణముగా నివ్వబడుచున్నది

నూటికి 3 వంతుల వడ్డీనిచ్చే మొదటి విక్టరీ ఋణము విషయములో 11 నెలలకంటె తక్కువ కాలపరిమితిలోనే 112 కోట్లరూపాయలకు మించిన దనము ఋణముగా యివ్వబడినది. ఇది 1946వ సం॥ ఫిబ్రవరిలో తిరిగి తీసికొనబడినది.

నూటికి 3 చొ॥న వడ్డీనిచ్చే (1959-61) రెండవ విక్టరీ ఋణము లాభకరమైన షరతులమీద ఇండియాదేశమునకు డబ్బును అప్పుగానిచ్చు మరియొక అవకాశమును మీకు ఇచ్చుచున్నది. మీరు మీ దేశమునకు సేవ చేయుచున్నాడు, ధరలను తగ్గించుటకు సహాయపడుచున్నారు. నూటికి సంవత్సరము 13 3 వంతుల చొప్పున యీయదగు లాభములో ఆదాయపు పన్నును త్రోసివేసి మిగిలిన మొత్తమును సంవత్సరములో రెండుసార్లు మీ పైవిలాసమునకు పంపబడును.

ఎంత మొత్తమునైనను మీరు ఈ ఋణములో వినియోగించవచ్చును. 1959వ సం॥ ఆగస్టు 15వ తేదికి ముందుగా కాకుండను, 1961వ సం॥ ఆగస్టు 15వ తేదికంటె ఆలస్యము కాకుండను అసలు విలువ చొప్పున తిరిగి చెల్లించుటకు గవర్నమెంటువారు పూచీనిచ్చిరి. ఈ సదుద్యమ మీరు మీ మూలధనమును పుచ్చుకొన కోరునెరల ఋణము మార్కెటులో యెప్పటికప్పుడు క్రయపడగును. మీరు ఆదాయపుపన్ను చెల్లింప నవసరము లేకున్నను, రకరకాలవేటు చొప్పున చెల్లించవలసియున్నను, మీరు పన్ను ముజరా పుచ్చుకొనవచ్చును.

ఈ ఋణమును కొనుటకు మీబ్యాంకర్లకు లేక బొంబాయి, కలకత్తా, మదరాసు, ఢిల్లీ, కాన్పూరులోని రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియాలో, యితర స్థలములలో ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ ఇండియావారి శాఖలలో; లేక యే గవర్నమెంటు ట్రెజరీలోనైనను దరఖాస్తుపెట్టుకొనుడు.

డబ్బును కూడబెట్టి అప్పుగానీయండి నూటికి 3 చొప్పున వడ్డీనిచ్చే 1959-61 వ సం॥ల రెండవ విక్టరీ ఋణమును కొనుడు

గవర్నమెంటు ఆఫ్ ఇండియా సైనాన్సు డిపార్టుమెంటువారే జారీచేయు

అపూర్వమైన లోహం

అల్యూమినియం

A.C.I. A.C.I.

భారతదేశపు బాక్సైటు నుంచి మొట్టమొదటిసారి తయారైనది

అల్యూమినియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, జేకేనగర్‌వారి చేత మొట్టమొదటిసారి భారతదేశంలోని అమూల్యమైన బాక్సైటుగనులనుంచి తయారు చేయబడినది.

ప్రపంచం మొత్తంమీద భారతదేశంలోనున్న బాక్సైటుగనులే పెద్దవి నాణ్యంలోకూడ అపూర్వమైనవి. కాని ఈ వివరాలు గమనించండి.

అంచనాప్రకారం ప్రపంచంలో తయారయ్యే అల్యూమినియం...40,000,000 టన్నులు భారతదేశంలో తయారయ్యేది 3,000 టన్నులు

యుద్ధసమయంలోనూ శాంతిసమయంలోనూ, పరిశ్రమలనూ, గృహోపయోగానికి అల్యూమినియంవలని అనేకప్రయోజనాలుండటం వలన భారతదేశంలో ఈ కొత్త పరిశ్రమ విరివిగా అభివృద్ధి చెందటానికి చాలా అవకాశంవుంది.

ఇప్పుడే ప్రారంభమయిన ఈ జాతీయ పరిశ్రమను కాపాడటానికి తగిన ఏర్పాట్లు తప్పనిసరిగా చేయాలి. భారతదేశంలో ఖనిజ సంపత్తు తప్పకుండా అభివృద్ధి చేయబడాలి.

జేకే ఇండస్ట్రీస్ వారిచేత భారతీయపరిశ్రమలు

పురోభివృద్ధికోరుతూ ప్రకటించబడినది.